# గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




4లో


సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...






గురువారం 24, ఏప్రిల్ 2025 8 పేజీలు




# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వం..

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, ఏప్రిల్ -23 : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో రూ. 1.30 కోట్ల ప్లాన్ నిధులతో గ్రామం కిరువైపుల 1.5 కి.మీ. మేర నిర్మించే సైడ్ డ్రెయిన్ల పనులకు శంఖుస్థాపన, ఏలువారిగూడెం గ్రామంలో రూ. 20 లక్షల ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

2వ పేజీలో...



# చరిత్రకు చెదలుపట్టిందా..?

- హెచ్ఈసీ గ్రూపులో ఉత్తీర్ణత శూన్యం
- ఫలితాలను చూసి విస్తుపోతున్న స్థానికులు
- ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళిన యూత్ కాంగ్రెస్ నాయకులు
- వచ్చే విద్యాసంవత్సరంలోనైనా ప్రక్షాళన జరిగేనా?

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్రకు చెదలు పట్టినట్లుంది. మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను చూస్తే ఈ విషయం తేటతెల్లమవుతుంది. గతంలో ఈ కళాశాలలో ఉత్తమ ఫలితాలు వచ్చేవి. ఇక్కడ చదివిన విద్యార్థులు డివిజన్, జిల్లా స్థాయిలో కళాశాలకు మంచి పేరు తీసుకుని వచ్చారు. అయితే ప్రస్తుత ఫలితాలు చూస్తే ఆ చరిత్ర అక్కడితోనే ఆగిపోయింది అనిపిస్తుంది. చర్ల కళాశాలలో హెచ్ఈసి గ్రూపులో మొదటి, ద్వితీయ సంవత్సరాలలో చదివిన విద్యార్థులు ఒక్కరు కూడా ఉత్తీర్ణులవకపోవడం ఆ గ్రూపు అధ్యాపకులు విద్యార్థులకు విద్యాబోధన ఎంత బాగా చేశారో అర్థం అవుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చిన ఫలితాలను చూసి తల్లిదండ్రులు విస్తుబోయే పరిస్థితులు నెలకొన్నాయి.

2లో



3లో

# ప్రభుత్వ ఆసుపత్రిలో మొదలైన నూతన వైద్య సదుపాయాలు





# ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ...

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ఆడపిల్లలకు సమానంగా అవకాశాలు కల్పించడం మన ఇంటి నుండే ప్రారంభించాలి.
- మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఏప్రిల్ -23: మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహానా, సమీర్ దంపతులకు 23 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి,

2లో

# నేడు దిశా సర్వసభ్య సమావేశం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



3లో

సూర్య
www.suryaa.com
గురువారం 24, ఏప్రిల్ 2025

# చరిత్రకు చెదలుపట్టిందా..?

ఒకేషనల్ గ్రూపులతో కలిపితేనే ఉత్తీర్ణతా 45 నుండి 50 శాతం వరకు వచ్చింది. ఒకేషనల్ గ్రూపులను కలపకపోతే జనరల్ గ్రూపుల్లో ఉత్తీర్ణత 21 శాతం మాత్రమే. ఇలాంటి పేలవమైన ఫలితాలను కప్పిపుచ్చేందుకు చర్ల కళాశాలలో అడ్మిషన్ పొంది పట్టణాలలోని కార్పొరేట్ కళాశాలల్లో చదివిన విద్యార్థులకు హాజరు మైంటైన్ చేసి వారు సాధించిన మార్కులనే తమ కాలేజీ సాధించిన ఉత్తమ ఫలితాలుగా చూపించారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటున్న అధ్యాపకులు విద్యా బోధనను పక్కనపెట్టి మిగతా వ్యాపకాలు చూసుకుంటున్నారు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత ఫలితాలను చూస్తేనే కళాశాలలో ఎంత బాగా చదువు చెబుతున్నారో అర్థమవుతుందని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఈ కళాశాలలో క్రమశిక్షణ కూడా కరువైందని వినికిడి. చదువు చక్కగా చెప్పకపోగా క్రమశిక్షణ కూడా నేర్పకపోతే విద్యార్థుల భవితవ్యం ఏమవుతుందని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## ప్రక్షాళన జరిగేనా?

పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్న కళాశాలలో అధ్యాపకుల మధ్య ఆధిపత్య పోరు విద్యార్థులకు శాపంగా మారింది. జనరల్, ఒకేషనల్ గ్రూపులకు చెందిన అధ్యాపకులు రెండు వర్గాలుగా ఏర్పడి విద్యా బోధన కంటే వర్గ పోరుకే ప్రాధాన్యం ఇవ్వడంతో ఆ ప్రభావం పరీక్ష ఫలితాలపై చూపింది. దీంతో కొన్ని గ్రూపుల్లో 0%, మరికొన్ని గ్రూపుల్లో 20 నుంచి 40% విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వచ్చే విద్యాసంవత్సరంలోనైనా లోపాలను సరిదిద్దుకుని ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రయత్నాలు చేయకపోతే తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన యూత్ కాంగ్రెస్ నాయకులు

వార్షిక పరీక్షల్లో చర్ల ప్రభుత్వ కళాశాలకు వచ్చిన పేలవమైన ఫలితాలను బుధవారం భూభారతి కార్యక్రమానికి చర్ల వచ్చిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి యూత్ కాంగ్రెస్ నాయకులు చీమకుర్తి సాయి చరణ్ తీసుకువెళ్ళారు. వచ్చే విద్యా సంవత్సరంలోనైనా కళాశాల పరిస్థితులు చక్కదిద్ది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ తో చర్చిస్తానని తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వం..



ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామన్నారు. ఉగాది నుండి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నట్లు, ప్రతి పేదవారు కడుపునిండా భోజనం చేస్తున్నారన్నారు. భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెస్తున్నట్లు, పైలట్ ప్రాజెక్ట్ గా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని మంత్రి అన్నారు. ధరణి చట్టంతో అభద్రతకు లోనయిన ప్రజలకు భూ భారతి చట్టంతో భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే జీఎంని కలిసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

## దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి వినతి, హామీ ఇచ్చిన రైల్వే జి. యం



**కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్) -** దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి గతంలో సర్వే పూర్తయినప్పటికీ భూసేకరణకు నిధులు మంజూరు చేయకపోవడంతో అండర్ బ్రిడ్జి నిర్మాణం జరగపోవడంతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయమై ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ధంసలాపురం అండర్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని రైల్వే అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణం, చేపట్టకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. అట్టి విషయమై బుధవారం సికింద్రాబాద్ రైల్వే జీఎం నీ కలసి దంసలాపురం అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణం భూసేకరణకు కొరకు నిధులు మంజూరు చేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కోరగా రైల్వే జీఎం సానుకూలంగా స్పందించిన నిధుల మంజూరుకి హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ సందర్భంగా గతం లో రద్దు చేసిన రైళ్లను తిరిగి పున:రుద్ధరించాలని ఖమ్మం, బోనకల్, ఎర్రుపాలెం మరయు డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వెళ్ళే మార్గంలో గాంధీనగర్ స్టేషన్‌లో రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే జీఎంని కోరండం జరిగింది.

# బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తులు





**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా ఎస్. సరిత పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్ నుండి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఫ్యామిలీ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఆమె, బదిలీపై కొత్తగూడెం చేరుకున్నారు. అలాగే, కే. కిరణ్ కుమార్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి మీరా ఖాసీం నుండి ఆయన పదవిబాధ్యతలు చేపట్టారు. వీరు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో మొదటి అదనపు జడ్జిగా పనిచేశారు. ఈ ఇద్దరు న్యాయమూర్తులు బుధవారం బాధ్యతలో చేరగా కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు మోహన్ దాస్, కిరణ్ కుమార్, జిల్లా న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, నిమ్మల మల్లికార్జున్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆడబిడ్డలతోనే సృష్టి మనుగడ...

మొదటి పేజీ తరువాయి



వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శు భాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలనిహకలెక్టర్‌హసూచించారు. ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ 25 ఏళ్ల పండుగను వందేళ్లు గుర్తుండేలా చేసుకుందాం

## మాజీ మంత్రి వనమా



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 27న బిఆర్ఎస్ 25 ఏళ్ల పండుగను వందేళ్లు గుర్తుండేలా చేసుకుందామని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు పేర్కొన్నారు. బుధవారం పాల్వంచలోని వనమా స్వగృహంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. బి.ఆర్.ఎస్ రజితోత్సవ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుండి వేలాదిమంది ఉప్పెనల తరలి రావాలని పిలుపునిచ్చారు. వరంగల్‌లో బహిరంగ సభ కనీ విని ఎరుగని రీతిలో జరుగుతుందన్నారు. బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలన ఒక స్వర్ణ యుగమని , మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక కారణజన్ముడ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మ తిరిగేలాగా వరంగల్ సభ నిర్వహింక్కునున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేందర్ రావు, సీనియర్ జిల్లా నాయకులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనికేష్,మాజీ ఎంపీపీ మడివి సరస్వతి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు దాసరి నాగేశ్వరరావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి,కొత్వాల సత్యం, భూక్య చందు నాయక్, వీరు నాయక్,తెలంగాణ సురేష్, వీర్రాజు, చందు, అన్నం ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ వీరన్న, కొండలరావు, నరేష్, మాజీ సర్పంచ్ అర్జున్ రావు, రాంబాబు,విద్యార్థి నాయకుడు దుర్గాప్రసాద్, కుంపటి శివ,నారకట్ల రాజశేఖర్, కంచర్ల రామారావు, వాసమల్ల గౌతమ్, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ జిల్లా క్రీడాకారుడు కిలారి భవాని శంకర్‌ను అభినందించిన కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)-** ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మాస్టర్ 2 విభాగంలో 93కేజీల విభాగంలో పాల్వంచ కు చెందిన కిలారి భవానీ శంకర్ రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో భవానీ శంకర్‌ను పలువురు అభినందించారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు భవానీ శంకర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జిల్లాకు చెందిన క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తున్నారనీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తెస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బరపటి వాసుదేవ రావు, కాంగ్రెస్ నాయకులు ఏ. డి. ఈ వెంకటేశ్వరరావు, కిలారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నేడు దిశా సర్వసభ్య సమావేశం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– నేడు ఐడిఓసి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

# పెహల్గాం ఉగ్రదాడిని కండిస్తున్నాం

### ఉగ్రమూలాలను అంతం చేస్తేనే దేశానికి, పౌరులకు రక్షణ

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – పెహల్గాంలో పౌరసమాజంపై ఉగ్రవాదుల దాడి అమానుషమని, ఈ దాడిని, హత్యాకాండను కండిస్తున్నామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సబీర్ పాషా అన్నారు. పెహెల్గం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు హత్యాకాండ, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించ ఉంచాలని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఉగ్రము మూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణబద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏంటని ప్రశ్నించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మెరిట్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తు చేసుకోండి



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు ఏరియా జి.ఎం. కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఏరియా జి.యం. వి.కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా 2024–25 విద్యా సంవత్సరానికి గాను, ఉద్యోగుల పిల్లలు ఎన్ఈటి,ఎంసెట్ ఎన్ఐటి(జె ఈఈ– మెయిన్స్), ఏఐఐఎంఎస్, బిట్ శాట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, సంబంధిత విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందిన వారికి సింగరేణి సంస్థచే ప్రతి విద్యా సంవత్సరం మెరిట్ స్కాలర్షిప్ పొందుట కొరకై ఉద్యోగులు సంబంధిత గని/ విభాగాలలో దరఖాస్తు తో పాటు ర్యాంక్ కార్డు, అలాట్మెంట్ ఆర్డర్, అడ్మిషన్ కార్డు, ఫీజు చెల్లించిన రశీదు జతపరిచి అందజేయాలని తెలిపారు. ఎంసెట్, ఎన్ఈటిలో ర్యాంక్ 2000 నుండి 8000 లోపు ఉన్న వారే అర్హులని తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్- బట్టలు పంపిణీ

### గ్యాస్ పొయ్యి సిలిండర్లు వితరణ చేసిన గ్రామస్తులు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని ఎర్రగుంట మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం మండల విద్యా వనరులశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాల ఏర్పాట్లు భాగంగా ఎర్రగుంట గ్రామస్తులు మాచినేని పూర్ణచంద్రరావు, బోయినపల్లి శ్రీనివాసరావు కవిత దంపతులు గ్యాస్ స్టవ్, సిలిండర్లు పాఠశాలకు వితరణ చేశారు. అనంతరం కొత్తగూడెం సంపత్ క్లాస్ స్టోర్ అధినేత సంపత్ పాఠశాల విద్యార్థులకు 10 జతల బట్టలను ఉచితంగా అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంధ్య, శ్రీలత, మధ్యాహ్న భోజన వర్కర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ సభ

### నియోజకవర్గం నుండి వేలాదిమంది తరలిపోదాం : వనమా రాఘవేందర్



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభ కాంగ్రెస్‌కు దిమ్మతిరిగేలా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ పేర్కొన్నారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు స్వగృహములో మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వనమా రాఘవ మాట్లాడుతూ ఎంతమంది కుట్రలు, కుతంత్రాలు పన్నినా తెలంగాణను సాధించిన త్యాగశీలి కెసిఆర్ మాత్రమేనని, కెసిఆర్ తెలంగాణకు రక్ష అని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు హామీలను తుంగలోతొక్కి మాటల గారడీలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని, పది లక్షల మందితో వరంగల్ సభ మునుపు ఎప్పుడూ జరగని సభగా గుర్తింపు పొందుతుందని అన్నారు.ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం లోకి రావటం, కేసీఆర్ ముఖ్యమంత్రిగా కావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఉర్దుఘర్ చైర్మెన్ అన్వర్ పాషా, సర్పంచ్ తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, కనకరాజు, కోళ్ల మోహన్, టీ ట్రైబ్స్ మునీర్, రాజవరపు మురళి, బద్రు, బాలు, రాధాకృష్ణ, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శీను, చెర్ర వెంకన్న, శ్రీకాంత్ నాయక్, పెంచాల సంపత్, బాలకృష్ణ, సురేష్, లావుడియా వెంకటేష్, తరాల దాము, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుడ్య ప్రసాద్, హెూలీతండ రాజు, ఎదురుగడ్డ సురేష్,మెకానిక్ సురేష్, శ్రీను, పొగాకు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల బాటలో బిజేపి

### బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, జిల్లా జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ చింతల చెరువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నేపథ్యంలో భద్రాచలం పట్టణంలో జిల్లా పార్టీ జయంతి ఉత్సవాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన పార్టీ జయంతి ఉత్సవాలకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బి కుశాల్ నాయక్ పాల్గొన్నారు.ముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు ప్రసంగించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల బాటలోనే బిజెపి నడుస్తుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేస్తుందనిఆవేదన వ్యక్తం చేశారు.. ప్రధాన మోదీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణముగా పనిచేస్తున్నారన్నారు. అంబేద్కర్ ప్రతిపాదించిన హిందూ కోడ్ బిల్లుకు మద్దతు ఇవ్వకపోవడం, ఆయనను పార్లమెంటుకు రాకుండ అడ్డుకోవడం, మరణానంతరం మర్యాదలు చేయకపోవడం వంటి అనేక ఉదాహరణలు కాంగ్రెస్ వ్యవహరించిన తీరును ఈ నేపథ్యంలో వెల్లడించారు.. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ సిద్ధాంతాలను గౌరవిస్తూ బిజెపి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని వివరించారు. రాజ్యాంగ దినోత్సవంగా నవంబర్ 26ను ప్రకటించడం,పంచ తీర్థాల అభివృద్ధి, భీమ్‌యాప్ ప్రారంభించడం వంటి కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులకు ప్రాధాన్యత ఇవ్వడం, న్యాయమూర్తుల నియామకాల్లో సమానత పాటించడం, 33% మహిళల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం వంటి వాటికి బిజేపీ కట్టుబడి ఉందని తెలియజేశారు.జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ పునావృత్తం కాకుండ పకడ్బందీ వ్యూహరచన చేపడుతుందన్నారు. ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాద నిర్మూలనకు దృఢసంకల్పంతో ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, కో కన్వీనర్ బాలరాజు, మెట్ట వెంకటేష్, భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు నాగబాబు, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ సీనియర్ నాయకులు వెంపటి సూర్యనారాయణ మృతి

### నివాళులర్పించిన జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– సీపీఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీపీఐ కార్యవర్గసభ్యులు ఖమ్మంకు చెందిన వెంపటి సూర్యనారాయణ(85) అనారోగ్యంతో బుధవారం పాల్వంచలోని ఆయన కూతురు నివాసంలో మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. మృతి వార్త తెలుసుకున్న మృతదేహాన్ని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, యర్రా బాబు,తాటి వెంకటే శ్వర్లు, నాయకులు ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు శనగారపు శ్రీనివాసరావు, వై ఎస్ గిరి, బీవీ సత్యనారాయణ, ఆదినారాయణ, అజయ్, హైటెక్ హరి తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఎర్ర జెండాకప్పి శ్రద్ధాంజలి ఘటించారు, కుటుంబసభ్యులకి సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక భూపోరాటాలకు, ప్రజా పోరాటాలకు సూర్యనారాయణ నాయకత్వహించారని, వివిధ మండలాలకు ఇన్చార్జిగా వ్యహరించి పార్టీ విస్తరణకు కృషి చేశారని తెలిపారు.



సూర్య
www.suryaa.com
గురువారం 24, ఏప్రిల్ 2025

## గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన చుంచుపల్లి సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలిసిరావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దీటి లక్ష్మీపతి, వాసిరెడ్డి మురళి, గెద్దాడ నగేష్, కంటెం శ్రీనివాసరావు, మాడే రాంప్రసాద్, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాస్, కోడి లింగయ్య, మాధవరావు, రమణయ్య, లక్ష్మయ్య, రాధాకృష్ణ, దేవరగట్ల రాంబాబు, సాగర్, సత్తిబాబు, రాజు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే జారే






**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ బుధవారం చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. ముందుగా రేపల్లెవాడ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అన్నారం తండా గ్రామంలో నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. గానుగుపాడు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన, చంద్రుగొండ ఎస్సీ కాలనీలో అంగనవాడి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, మద్దుకూరు గ్రామంలో అంగన్వాడి నూతన భవనం ప్రారంభోత్సవం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సిసి రోడ్లు, ప్రహరీ గోడ, ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీరాజ్ డిఈ సైదుల్ రెడ్డి, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఎస్సై శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, నల్లమోతు రమణ, చంద్రు విజయ్, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సారేపల్లి శేఖర్, తుమ్మలపల్లి సురేష్, కేశబోయిన నరసింహారావు, సంక శంకర్, బుంగ శీను, అన్వర్, ఇమ్రాన్, వసీం, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి**

**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**




**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్ష ణమే పరిష్కరించాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కన కయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపాడు లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ స భ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆరు గ్యారెంటీ లను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే వంద రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు కావడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి18 నెలలు కావస్తుందని పూర్తిగా ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు చేయలేదని ఆయన అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కావాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. మహా లక్ష్మి పథకం కింద రూ.2500 ఇవ్వాలని, ఆత్మీయ భరోసా భూమిలేని పేదలకి రూ 12వేలు ఇవ్వాలని ఆయన అన్నారు. అదే విధంగా గ్యాస్ సబ్సిడీ ఇవ్వట్లేదని, పింఛన్లు దారులకు రూ 4వేలు ఇస్తానన్న ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వికలాంగులకు రూ 6వేలు ఇ వ్వాలని ఆయన అన్నారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంక టేశ్వర్లు మాట్లా డుతూ 15 రోజులు ఇంటింటి సర్వే చేయడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన సర్వే చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ సర్వే లో మంచినీళ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు సమస్యలు అనేక నెలకొన్నాయని ఆయన అన్నారు.మంచినీళ్లు ఎండా కాలం రోజువారీగా రావట్లేదని అమలు చేయట్లేదని, అధికారులు పట్టించుకోవట్లేదని, తమ సర్వేలో వెల్ల డైందని ఆయన పేర్కొన్నారు. సమస్యలతో కూడిన వి నతి పత్రాలను, వ్యక్తిగత దరఖాస్తులను సంబం ధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమా నికి పాపినేని సరోజన అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, అబిదా, కౌవు లురి నాగమణి, మీనా, మరియమ్మ ,కుంజ రాంబాబు, ఆదూరి నరసింహారావు, సాధిక, రాధా, చంద్ర ,పద్మ పాల్గొన్నారు.

## వైభవంగా బొడ్రాయి,ముత్యాలమ్మ, అభయాం జనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) –** మండలపరిధిలోని ఇరవెండి గ్రామంలో బొడ్రాయి,ముత్యాలమ్మ, అభయాంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు.గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయికి కొబ్బరి కాయకొట్టి, ఆంజనేయ స్వామి వారి గుడిలో ముత్యాలమ్మతల్లి గుడిలో అమ్మవారిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే కు ఇరవెండి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈకా ర్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్,ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, స్థానిక మాజీ సర్పంచ్ కొర్స లక్ష్మి, పిసిసి సభ్యు లు తాళ్లూరి చక్రవర్తి, బూర్గంపాడు మాజీ జడ్పిటిసి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్ గాంధీ, రమేష్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు సురేష్ బాబు తోటమల్లకు ఆహ్వానం



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణానికి చెందిన ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయుడు సురేష్ బాబు తోటమల్ల కు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో పాల్గొనాలని ఆహ్వానం అందింది. ఐఎస్ఓ గుర్తింపు పొందిందిన శ్రీ శ్రీ కళావేదిక అధ్యర్యంలో మే 10,11 తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు పట్టణంలో నిర్వహించనున్న ప్రపంచ సాహితీ సంబరాలలో పాల్గొనాలని అంతర్జాతీయ ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఉగాది పురస్కార్ అవార్డ్ గ్రహీత డా .కత్తిమండ ప్రతాప్ ,జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం,జాతీయ ప్రధాన కార్యదర్శి డా టి .పార్థసారధి లు ఈ మేరకు ఆహ్వాన పత్రం సురేష్ బాబు ,తోటమల్లకు పంపించారు, సాహితీ పట్టాభిషేక ఉత్సవము లు ,ప్రపంచ కవితోత్సవం ,సాహిత్య సదస్సులు ,కళాప్రదర్శనలు ,పుస్తకావి ష్కరణలు ఉంటాయని ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డులు క్రైవసం చేసుకోను న్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. తేగడ హైస్కూల్ లో ఫిజిక్స్ టీచర్గా పని చేస్తూ ఇప్పటికే వివిధ రంగాల లో పలు అవార్డులు సొంతం చేసుకున్న సురేష్ బాబుకి ప్రపంచ సాహితీ సంబరాలకు అహ్వానం అందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సురేష్ బాబు ,తోటమల్ల మట్లాడుతూ సదసులో పాల్గొని తన కవితా గళాన్ని వినిపిస్తానని తనకు ఆహ్వానం పంపిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాధమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని గుండెపుడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు దుద్దుకూరు సుమంత్ అమ్మమ్మ యల్లంకి రాధమ్మ ఇటీవల మరణించారు. రాధమ్మ దశ దిన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పాల్గొని రాధమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరంవారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగిలాల్ నాయక్,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నేకంటి సతీష్ కుమార్,నున్నా రంగారావు,వేల్పుల నరసింహారావు,మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు అర్రెం నాయుడు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల హరిష్,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ,మోదుగు రామకృష్ణ,మద్ది శెట్టి వంశీ,భూక్య అమ్రు నాయక్,ధర్మరాజుల సత్యనారాయణ,చౌడం నర్సింహా రావు,రామిశెట్టి నాగేశ్వరరావు,పుప్పాల నర్సింహ రావు,కొమ్మిన్ని నాగేశ్వరావు,లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మొదలైన నూతన వైద్య సదుపాయాలు





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా మంజూరైన అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కొత్తగా చెవి, ముక్కు, గొంతు, దంత, కంటి, ఎముకలు కీళ్ళ విభాగాలలో ఓపిడి, సర్జరీ కి సంబంధించిన పరికరాలు ఇటీవలే స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించబడి అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స కాని మరే ఇతర విరిగిన ఎముకలు మరియు కీళ్ళ కు సంబంధించిన శస్త్రచికిత్స చేయబడును. అలాగే కంటికి సంబంధించిన పూర్తి స్థాయి ఓపీ చూడబడును మరియు అన్ని రకాల వైద్య పరీక్షలు ,చెవి, ముక్కు, గొంతు సంబంధించిన ఓపీ మరియు గొంతు, ముక్కు సంబంధించిన ఆపరేషన్లు దంత విభాగానికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 23)సీనియర్ జర్నలిస్టు తేళ్ల శ్రీనివాసరావు కుమారుడు రవి వివాహ వేడుకకు వైరా,ఇల్లందు ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్‌నాయక్, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్సీ లావుడ్యా రాములునాయక్, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు లు హాజరైనారు.బుధవారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన వివాహ వేడుకకు వేరువేరుగా హాజరై వారు వధువరులను ఆశ్వీరదించారు. వధువరులను ఆశీర్వదించిన వారిలో టాస్క్ ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా కోవొత్తుల ర్యాలీ

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



కాశ్మీర్లోని పహోల్ ఉగ్రవాదులు సృష్టించిన హెూమాన్ని తీవ్రంగా ఖండిస్తూ హిందూ సమాజం ఏకం కావాలని పెనుబల్లి మండలం గ్రామంలో నిరసన ర్యాలీ చేపట్టారు. బిజేపి, భజరంగదల్, శ్రీరామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వియ్యం బంజర లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. ఉగ్రవాదం నశించాలని నినాదాలు ఇస్తూ.. ఉగ్రవాదుల బుల్లెట్లకు బలైన అమాయక ప్రజల ఆత్మలకు శాంతి చేకురాలని కొవ్వొతులతో నిరసన చేపట్టారు.

## ఉగ్రదాడిని ఖండించిన టిజి ఈ జె ఎస్ సి

సూర్యా ప్రతినిధి ఖమ్మం



కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని టీజీ ఈ జె ఎస్ సి తీవ్రంగా ఖండించింది.జమ్ము కాశ్మీర్లోని పహల్గాం లో పర్యా టకులపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని పిరికి పంద చర్యగా టి జి ఈ జె ఎస్ సి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు.కాల్పుల్లో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలి యజేశారు. కార్యక్రమంలో టిఎన్జీవోస్ కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీజీవోస్ కార్యదర్శి మోదుగు వేలాద్రి టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గం మరియు టీజిఓస్ జిల్లా కార్యవర్గం, మహిళా విభాగం పాల్గొన్నారు.

## రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'రెజొ కే.జి. వర్సిటి గ్రాడ్యుయేషన్' వేడుకలు

### -ముఖ్య అతిధి ఇ.శ్రీనివాసాచారి, డిస్ట్రిక్ట్ ఎలక్ట్రిసిటి ఆఫీసర్(ఎస్.ఇ) ఖమ్మం చేతుల మీదుగా విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలు.





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిధిగా ఇ.శ్రీనివాసాచారి, డిస్ట్రిక్ట్ ఎలక్ట్రిసిటి ఆఫీసర్(ఎస్.ఇ) ఖమ్మం రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యూషన్ డే ను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సంధర్బంగా రెజొనెన్స్ కే.జి. విద్యార్థులు స్నాతకోత్సవ వేషాధారణలో వేదికపై వారు హుషారుగా పట్టాలు అందుకున్నారు. కిండర్ గ్రాడ్యుయేట్స్ ఆట, పాట లతో ప్రాంగణం అంతా పండుగను తలపించేలా అందరిని ఆనందప రిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఇ.శ్రీనివాసాచారి, డిస్ట్రిక్ట్ ఎలక్ట్రిసిటి ఆఫీసర్(ఎస్.ఇ)ఖమ్మం మాట్లాడుతూ కె.జి. విద్యార్థులలో ఈ గ్రాడ్యుయేషన్ నూతన ఉత్సాహం కలిగిస్తుంది. నర్సరీ, ఎల్.కే.జి, యు.కే.జి. తరగతులను పూర్తి చేసుకొని మొదటి తరగతిలో అడుగుపెట్టబోతున్న కే.జి. విద్యార్థులందరికి మనస్ఫూర్తిగా అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తూ విద్యార్థులు వేసవి సెలవులలో అమ్మమ్మ, నానమ్మ ఇండ్లకు బంధువుల ఇండ్లకు వెళ్తూ అందరితో కలిసిమెలిసి ఉండడం వలన మంచి విలువలు, అలవాట్లు, మానవ సంబంధాలు పెరుగుతాయని తెలియజేసి యూనివర్సిటి స్థాయిలో డిగ్రీ పూర్తి చేసుకునే విద్యార్థులకు డిగ్రి పట్టా ఇస్తున్నట్లుగా కే.జి.గ్రాడ్యుయేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరువలేని తీపి జ్ఞాపకంగా, ప్రోత్సాహాన్ని కలిగిస్తున్న రెజొనెన్స్ శ్రీనగర్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. డైరెక్టర్ కె.శ్రీధర్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులే పిల్లలకు మొదటి ఉపాధ్యాయులు అని, వారు తమ పిల్లల కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కెటాయించాలని, పిల్లలు అడిగే వివిధ ప్రశ్నలకు మనం ఎంతో ఓపికగా సమాధానం చెప్పాలని కోరారు దానివలన చిన్నారులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుంటాంటూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుండే వారి పనులు వారు చేసుకునేలా సూచించడం వలన వారిలో శ్రమైక జీవన సౌందర్యాన్ని తెలుసుకోగలగడంతో పాటు భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దబడుతారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు అందరి విద్యార్థుల మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామంటూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా ప్రణాళికలతో కూడిన భోదన చేస్తున్నామంటూ వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ విద్యార్థులకు అభినందలను, ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీమతి కృష్ణవేణి మాట్లాడుతూ ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం వలన చిన్నారులకు స్కూల్‌పై, చదువుపై ఆసక్తి కలిగి ఉత్సాహంగా, ఆనందంగా స్కూలుకు వస్తారంటూ వివిధ వేషాధారణలతో వచ్చిన చిన్నారులను ఆశీర్వదిస్తూ ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.

## ర్యాలీ విజయవంతం చేయాలి



సూర్య ప్రతినిధి ఖమ్మం

జిల్లా విద్యాశాఖ టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ కాలేజ్ నందు బుధవారం ఖమ్మం జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే బైక్ ర్యాలీ టిఎన్జీవోఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని కరపత్రాలు ద్వారా ప్రచారం చేసి బైక్ ర్యాలీ సదస్సు విజయవంతం చేయాలని ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ లెక్చరర్స్ రాజు బాలమురళి పద్మ సత్యనారాయణ టీఎన్జీవో ఎస్ నాయకులు ఎర్రమళ్ళ. శ్రీనివాసరావు, కే. సైదులు ,బి. నగేష్, కే. సత్యం, కె.వి. మాధవరావు, జి. నవీన్ ,అమీర్ ఖాన్, రామకృష్ణారెడ్డి ,సందీప్ ,సుధీర్, అలివేలు, శాంతకుమారి, రాజారావు, శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి ,ముత్తయ్య, రవి ,సిద్దయ్య, లక్ష్మణ్ యాకూబ్ అలీ, సాజిద్ తదితరులు పాల్గొన్నారు

## వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి ..

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలి
### -భూగర్భజలాల పెంపుకై ఇంకుడుగుంతల నిర్మాణంకు ప్రజలు సహాకరించాలి.
### -ఇంకుడుగుంతుల నిర్మాణాలు, త్రాగునీరు పై మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.





ఖమ్మం (సూర్య బ్యూరో):

వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పటిష్ఠ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ అన్నారు.బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, ఇంకుడుగుంతల నిర్మాణం పై అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంటింటికి త్రాగునీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలోఅప్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎక్కడ త్రాగునీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టాలని అన్నారు. త్రాగునీరు సరఫరా సమయపాలనంగా ఇచ్చే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు.ప్రతి కమర్షియల్ భవనాలు, అపార్ట్మెంట్, వ్యాపార సముదాయాలు, ఇంటి ప్రక్కన ఖాళీ స్థలం ఉన్న వారు ఇంకుడుగుంతల ఏర్పాటును తప్పనిసరిగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తమ పరిధిలో వార్డ్ ఆఫీసర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఇంకుడుగుంతల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని భూగర్భజలాలుగా మారుస్తూ నీటి నిల్వలను మెరుగుపరచవచ్చని అన్నారు. దోమల వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డివో సన్యాసయ్య, పబ్లిజ్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలను కలిసిన టీజీఇజెఎసి





సూర్య ప్రతినిధి, ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి ని కలిసిన ఖమ్మం జిల్లా టీజీఇజెఎసి. రాష్ట్ర జేఏసీ కార్యాచరణ మేరకు బుధవారం ఖమ్మం జిల్లా టీజీఇజెఏసి నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను కలిసి ఉద్యోగుల డిమాండ్ల వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల స్నేహపూర్వక వైఖరితో ఉందని మీ సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కో చైర్మన్ పారుపల్లి నాగేశ్వరావు,, ఎస్. విజయ్, నాగేశ్వరరావు, వెంగలరావు,రమజాన్ వెంకటేశ్వర్లు ,బిక్కు, సుబ్బయ్య ,టిఎన్జీవో జిల్లా కార్యదర్శి కొనేదన శ్రీనివాస్, టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి టిఎన్జీవోస్ కోశాధికారి వల్లపు వెంకన్న ఉపాధ్యక్షులు రమేష్ , ప్రభాకరాచారి రాధాకృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

# రైల్వే జనరల్ మేనేజర్ ని కలిసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి..

**- దంసలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి వినతి, హామీ ఇచ్చిన రైల్వే జి. యం**



ఖమ్మం (సూర్య బ్యూరో): దంసలాపురం దగ్గర గేట్ నెంబర్ 106 అండర్ బ్రిడ్జి నిర్మాణం గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండటం వలన స్థానిక రైతులు పరిసర గ్రామ ప్రజలు ఇబ్బంది పడటం ప్రత్యక్షంగా చూసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి బుధవారం జనరల్ మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే వారిని కలిసి వినతిపత్రం సమర్పించి త్వరిత గతిన అండర్ బ్రిడ్జి నిర్మాణం నిర్మించాలని కోరడం జరిగింది స్పందించిన రైల్వే జనరల్ మేనేజర్ సంబంధిత చీఫ్ ఇంజనీర్ తదితర అధికారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించవలసిందిగా ఆదేశించారు అదేవిధంగా ఇంతకముందు ప్రతిపాదించిన డోర్నకల్ – మిర్యాలగూడెం, డోర్నకల్–గద్వాల రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చి డోర్నకల్–వెన్నారం మరిపెడ మోతే ద్వారా వెళ్ళటానికి ఇంతకు ముందు ప్రతిపాదించిన పనులు పై చర్చించారు.అదేవిధంగా ఈ సందర్భంగా గతం లో రద్దు చేసిన రైళ్లను తిరిగి పునఃరుద్ధరించాలని ఖమ్మం, బోనకల్, ఎర్రుపాలెం మరయు డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వెళ్ళే మార్గంలో గాంధీనగర్ స్టేషన్ లో రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే జీఎంని కోరండం జరిగింది.

# ఉత్తమ ఫలితాలను సాధించిన గురుకుల మైనారిటీ కళాశాల విద్యార్థులు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి గురుకుల మైనార్టీ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించరాని కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బై పి సి విద్యార్థులు 31/40(78%) లకు గాను ఎంపీసీ లో డి.మహేంద్ర 431/470, టి.మణికంఠ 430/470, బైపిసి లో హరినాథ్ 374/440, ఎండీ జావీద్ 305/470 మార్కులు సాధించగా రెండవ సంవత్సరం 30/38(79%) మంది విద్యార్థులకు గాను ఎంపీసీ లో కె. పవన్‌కుమార్ 951/1000, కె. దుర్గా మహేష్ 944/1000, బైపిసి లో ఎస్.కె . కమల్ సాహేబ్ 881/1000, %ఎ%.చందు 819/1000 మార్కులు సాధించారు అని తెలిపి ఇంతటి గొప్ప పేరు తెచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు.

# మా ధాన్యాన్ని కాంట వేయడం లేదు

**– ఎంపీడీవో, ఏపీఎంలకు వినతి పత్రం అందించిన రైతులు**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ ధాన్యం కొనుగోలు కేంద్రం లో తమ ధాన్యం కాంట వేయడం లేదని కొత్త కారా యి గూడెం రైతులు ఎంపీ డీవో అన్నపూర్ణకు, ఏపీఎం ఒకు వినతి పత్రం అందజేశారు. పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తమ ధాన్యాన్ని కాంట వేయకుండా గ్రామ దీపిక ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్ వద్ద ధాన్యం ఆరబోసేందుకు ఖాళీ స్థలం లేకపోవడంతో రైతులు రోడ్డు మీద ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారని ఐకెపి కేంద్రం ప్రాంతంలో ఆరబోసిన ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తామని గ్రామ దీపిక బుక్కా ప్రసన్న ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకే ధాన్యాన్ని తీసుకువస్తే కొంటామని చెబుతున్నారని వినతి పత్రంలో ఆరోపిస్తూ ఎంపీడీవో, ఏపీఎంలకు వినతి పత్రం అందజేశారు.

# మారుమోగిన కంఠ మహేశ్వర నామస్మరణం

**–వేద పండితుల మంత్ర ఘోష నడుమ విగ్రహ ప్రతిష్ట.**

**–కొండవనమాలలో కొలువుతీరిన గౌడ కుల దైవం.**

**–శ్రీ బాలాజీ స్టేట్ అధినేత వత్సవాయిరవి ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవాలు.**

**–సంబంధ వర్గాలను ఏకం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**– దైవ చింతనతో మానసిక ప్రశాంతత –శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి**



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్).. మండలంలోని కొండ వనమాల గ్రామంలో కొలువైన గౌడ కుల దైవం కంఠమహేశ్వరుడు వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ కొలువుదీం'న్నారు.గౌడ కులస్తుల ఆశలు ఆకాంక్షలను అద్దం పడుతూ భవిష్యత్తులో వారి కోరికలను తీర్చే కొంగుబంగారంగా కంఠమహేశ్వర స్వామినీ బుదవారం కొలువు తీరారు.శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ల కల సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ భక్తులు మహిళలు పలుగ్రామల నుండి భారీసంఖ్యలో గ్రామానికి చేరుకుని జయ జయ ద్వానాల నడుమ విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. కొండ వనమాల సీతారాంపురం గ్రామంలో బుధవారం శ్రీ కంఠ మహేశ్వర స్వామి సురమాంబ దేవిల విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు.తొలుత గ్రామ ప్రజలందరూ ఏకువ జామునే పుణ్య స్నానాలు ఆచరించి ఆలయం వద్దకు చేరుకొని ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రతిష్ట తంతు ముగించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీద ప్రారంభించారు.ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి ఆ గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గ్రామ ప్రజలందరూ విరివిగా హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి సేవలో తరించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.సంబంధ వర్గాలను ఏకం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.సంపంధవర్గాలను ఏకం చేసి రాజ్యాధికారాన్ని చేపట్టిన మహా మనిషి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ కొనియాడారు. ఆనాడే బడుగు బలహీన వర్గాలను ఒక తాటిపైకి తెచ్చి తనకంటూ సొంత సైన్యం ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను చేజిక్కించుకున్నారని తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు కోటనుండే ప్రజల ఆశలు ఆకాంక్షలను నిర్వర్తించే విధంగా ప్రజాపాలన కొనసాగించారన్నారు. అంతేకాకుండా పోరాటస్ఫూర్తినింపారని, దృఢమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించ వచ్చని ఆనాడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిరూపించారని తెలియజేశారు. దైవచిం తనతో మానసిక ప్రశాంతత వుంటుందని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అన్నారు.ధర్మాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. అందు లో భాగంగానే నాకు జన్మనిచ్చిన గ్రామంలో మా కుల దైవం కంఠమహేశ్వర స్వామి సురుమాంబదేవిల ఆలయాన్ని నిర్మించడం పూర్వజన్మ సుకృతం మన్నారు.అనంతరం ముఖ్య అతిదులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కార్యాలయపు ఇన్చార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి,బొర్రా రాజశేఖర్,కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు,సురంపల్లి రామారావు,కోసూరి శ్రీను,పరికపల్లి శ్రీనివాస రావు,రంగారావు,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, గోడ నాయకులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్, గుడిద శ్రీనివాసరావు గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్,కుక్కల నాగేశ్వరరావు గౌడ్, గ్రామ గౌడ కుల పెద్దలు వత్సవాయి పుల్లయ్య, పొలగాని సుధాకర్, మరీదు వెంకయ్య, మోతపోతుల వెంకటేశ్వర్లు, మరీదు నాగేశ్వరరావు, పొలగాని లక్ష్మీనారాయణ, బొజ్జగని రమేష్, యాదవ్ సంఘం పెద్దలు, పెద్ద గొల్ల జోనబోయిన మల్లయ్య, గోసు సాయిబాబు,బొరిగల పుల్లయ్య, సింగాల కృష్ణ బాలాజీ ఎస్టేట్ కార్యాలయం ఇన్చార్జి పోగుల రవికుమార్, కార్యాలయపు సిబ్బంది మార్కెటింగ్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**–తహసిల్దార్ కూరపాటి అనంతరాజు......**

చింతకాని సూర్యా మేజర్ న్యూస్:– చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో వంకాయల పాటి వీరయ్య చౌదరి ఫంక్షన్ హాల్ నందు ఈరోజు ఉదయం 09:00 గంటలకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో భూభారతి చట్టం గురించి రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చింతకాని మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజు అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ మరియు రెవిన్యూ అధికారులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులందరికి భూభారతి చట్టం లోని కీలక అంశాలు: రికార్డు లలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, వారసత్వం గా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి రిజిస్ట్రేషన్, సాధా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, గ్రామ రెవిన్యూ రికార్డులు తదితర అంశాలు క్లుప్తంగా వివరించడం తదితర అంశాలపై వివరణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మండలంలోని రైతు సంఘాల నాయకులు, రైతులు హాజరుకావాలని ఆయన అన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 24 ఏప్రిల్ 2025

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం విఎం బంజర గ్రామంలోని వంగా సీతారామయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన పెనుబల్లి మండల సీనియర్ విలేకరి పొదిలి భాస్కరరావు జయ దంపతుల కుమారుడు వివాహ వేడుకకు పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర్లు, చీకటి రామారావు, కాకా వెంకటేశ్వర్లు, మేకతొట్టి కాంతయ్య, వంగా దామోదర్, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, భుఖ్య ప్రసాద్, వంగ నిరంజన్ గౌడ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వివాహ వేడుకలకు హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. పెనుబల్లి మండల సీనియర్ జర్నలిస్ట్ పొదిలి భాస్కరరావు కుమారుడు వివాహ వేడుకకు హాజరై వధూవరులు పొదిలి నరసింహారావు, అనూష లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పెనుబల్లి గ్రామంలోని బీసీ సంఘం నాయకులు పంతంగి వెంకటేశ్వరరావు సోదరుడి కుమారుడు పంతంగి పూర్ణ చంద్రరావు ( చందు), కృష్ణవేణి దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోటగిరి సుధాకర్ బాబు, కనగాల వెంకటరావు, చెక్కిలాల మోహనరావు, చెక్కిలాల లక్ష్మణరావు, లగడపాటి శ్రీనివాసులు, లక్కినేని వినీల్, పసుమర్తి వెంకటేశ్వరావు, కనగాల సురేష్, తేజావత్ తావు నాయక్, మల్లెల శ్రీను, మందడపు అశోక్ కుమార్, కొప్పుల గోవిందరావు, షేక్ గౌస్ లు నూతన దంపతులను ఆశీర్వదించారు.

## జి.ఎంకు కృతజ్ఞతలు తెలిపిన డిప్యూటేషన్ ఉద్యోగులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కొత్తగూడెం నుండి డిప్యూటేషన్ పై సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకున్న జనరల్ మేనేజర్ శాలెం రాజు కి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు. అదేవిధంగా డిప్యూటేషన్ ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ ఇప్పించుటకు సహకరించిన కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్‌కు సత్తుపల్లి ఉద్యోగులు , నాయకులు , కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## భూ వివాదాల సమస్యలకు భూ భారతి

# - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో సంపూర్ణ పరిష్కారం..

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-రైతులు, భూ యాజమానులు సంతోషంగా ఉండేలాగా అధికారులు కృషి చేయాలి, -మధిర మండల కేంద్రంలో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**








**ఖమ్మం (సూర్య బ్యూరో):/మధిర, ఏప్రిల్- 23**



భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంతో అప రిష్కృత భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి భూ యాజమానులు, రైతులు సంతోషంగా ఉం డేలాగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో మధిర మండలానికి సంబంధించి భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల పై జరుగుతున్న వివాదాలను తొలగించి, పారదర్శకంగా ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమాచారం, జిపిఎస్ ప్రక్రియ తో మరొకసారి సర్వే చేపట్టి పూర్తి సరిహద్దులు చేసి భూ యాజమాన్యం నిర్ధారించడం జరుగుతుందని వివరించారు. ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చేయడ ానికి చక్కని అవకాశం భూభారతి చట్టంతో రావడం హర్షనీయమని అన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు పరిష్కరించుక ోవడానికి కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించేవారని, నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ అప్లై ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి చట్టం రూపొందించారని తెలిపారు. మండల తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా నిర్వహిస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామ న్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. న్యాయ బద్దంగా భూమి కలిగిన ప్రతిఒక్కరికి భూ భద్రత, భూ హక్కుల రక్షణ కల్పించి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్గిగే విధంగా ఈ చట్టాని క్రేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులకు పూర్తి స్థాయిలో విచారణ చేసి, సంబంధిత అందరికి నోటీసులు జారీచేసే, ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. కోర్టులకు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సహాయం పొందడానికి చర్యలు చేపడతామన్నారు. భూ సమస్యల దరఖాస్తులు చేసేప్పుడు తప్పులు చేస్తున్నట్లు, వీటిని నివారించడానికి దరఖాస్తుదారునికి సహాయం కొరకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆర్డీవో, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సహాయక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి, చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల సవరణలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సాదా బైనామ క్రమబద్ధీకరణ, మ్యుటేషన్, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డు/ఖాతాలు, సమర్థ అధికారి, అప్పీల్ వ్యవస్థ, సేవల వివరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్, అదనపు డీఆర్డోవో నూరొద్దీన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలతోనే....సృష్టి.....మనుగడ

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





మానవ సృష్టి మనుగడ ఆడబిడ్డలతోనే సాధ్యం అవుతుందని, ఆడబిడ్డ ఇంటికి అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ఎస్.కె సుహనా, సమీర్ దంపతులకు 23 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతోసన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు .ఆడబిడ్డలను గొప్పస్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువకాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సిపిఓ ఎ. శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆంగ్ల భాష దినోత్సవం

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆంగ్ల భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. విలియం షేక్స్పియర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులతో కలిసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో ఒకటి అని, వివిధ దేశాల ప్రజల మధ్య అంతర్జాతీయ సమాచారానికి వారధిగా పనిచేస్తుందని, మాతృభాష ఆంగ్లం కాని వారికి కూడా విద్యా, వ్యాపారం, ప్రయాణం, సమాచారం వంటి వారికి తనదైన జీవితంలో ఇది ఒక ముఖ్యమైన భాషగా మారింది, అందుకని ప్రభుత్వం విద్యార్థులకు ఆంగ్ల భాష నైపుణ్యం కొరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిందని, ఆంగ్ల భాషతో నైపుణ్యం పెంపొందిస్తే ప్రపంచ దేశాల్లో అన్ని రంగాలలో రాణించడానికి సులభాంతరం అవుతుందన్నారు. మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో చుంచుపల్లి– అశ్వరావుపేట జూనియర్ కళాశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఉన్నారు.

# ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించిన బానోత్ ధర్మా

## –దాడిలో మృతులకు సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సంతాపం

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–**



కాశ్మీర్ లో లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ మంగళవారం పహెల్గామ్ లో జరిపిన భయంకరమైన ఉగ్రవాద దాడిని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్–లెనినిస్ట్)మాస్ లైన్ జూలూరుపాడు మండల కార్యదర్శి బానోత్ ధర్మా తీవ్రంగా ఖండించారు. దాడిలో ఇద్దరు విదేశీయులు, ఇద్దరు స్థానికులు సహా కనీసం 26 మంది మరణించారని,గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (ఎంఎల్) మాస్ లైన్ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతుందన్నారు. భయంకర ఉగ్రవాద దాడితో కాశ్మీర్ మొత్తం పరిస్థితి భయానకంగా ఉందన్నారు.ఆర్టికల్ 370 రద్దు చేసి, రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం రాజకీయ సమస్యకు సరైన సమాధానం కాదని ఈ ఉగ్రవాద దాడి సంఘటన మరోసారి రుజువు చేసిందన్నారు.ప్రజల ఆకాంక్ష లను పరిగణనలోకి తీసుకొని అర్థవంతమైన రాజకీయ ప్రక్రియ మాత్రమే ప్రాథమిక అవసరమన్నారు. మత తత్వ,హిందూత్వ శక్తులు దేశ ప్రజలు ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాన్ని ప్రతిఘటించాలని కోరారు. కాశ్మీర్ ప్రజలపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ధర్మా పేర్కొన్నారు.

# గీత కార్మికుడి పరామర్శ

## – గౌడ సంఘ నాయకుల పరామర్శ, ఆర్థిక చేయూత

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



తాటి చెట్టు మీదనుండి కిందపడిన కల్లు గీత కార్మికుడిని పెనుబల్లి మండల గౌడ సంఘం నాయకులు, సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ కమిటీ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసారు. పెనుబల్లి మండలం పార్థసారథి పురం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కళ్లెం బిక్షం గౌడ్ ఈనెల ఆరవ తేదీన కల్లును దించేందుకు దాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స అనంతరం బాధితుడుని కలిసి గౌడ సంఘం నాయకులు పరావర్శించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పిస్తూ మొత్తాన్ని ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు తాడులు ఎక్కేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ గీత కార్మికులు పోస్టల్ శకలో అందుబాటులో ఉన్న టాటా ఎఐజి ఇన్సూరెన్స్ పాలసీ సదుపాయాన్ని కలిగి ఉండాలని సూచిం చారు. దీని ద్వారా ప్రమాద సమయంలో ఆర్థిక భరోసా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వేముల నరసింహారావు, మల్లెల శ్రీనివాసరావు, చలమాల విటల్, బజ్జూరు నాగేశ్వరరావు, వేముల రవికుమార్, జిల్లెల్ల శ్రీనివాస్, జిల్లెల్ల చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో సీటు సాధించిన విద్యార్థినికి ఘన సత్కారం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ZPHS MATOOR ఉన్నత పాఠశాలలో ఈ రోజు ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన జరిగిన జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో మాటూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థిని యక్కిటీల రేవతిని శ్రీ కృష్ణ సూర్య ట్రస్ట్ ఆధ్వర్యంలో బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ,AAPC చైర్మన్ కొట్టె వెంకట్రావమ్మ గారు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి , ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సాయి కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాస్ రావు, కొలగాని ప్రసాదరావు, యమ్ శ్రీనివాస్ రావు, సిహెచ్ సునీత , భాగ్య శ్రీనివాసరావు, ఇబ్రహీం, బి రాందాస్, ఎల్ రవి కుమార్, ఇసాక్, ఎం. ప్రసాద్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణాంజనేయులు, శిరీష వాణి, నాగేశ్వరరావు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొట్టిన ట్రాక్టర్

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–**



స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఆగి ఉన్న ఒక ఆటోను వేగంగా వచ్చిన ట్రాక్టర్ తొక్కడంతో ఆటో తుక్కుతుక్కు అయింది. కొమరారం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మద్యం సేవించి అతివేగంతో ట్రాక్టర్ నడుపుతుండగా హఠాతుగా స్టీరింగ్ తిప్పడంతో నిలిచి ఉన్న ఆటోను ఢీ కొట్టింది. అదృష్టవశాస్తూ ఆటోలో ఎవరూ లేకపోయేసరికి ఘోర ప్రథమం తప్పిందని అక్కడివాళ్ళు చెప్పారు. అయితే ఆటో డ్రైవర్ సంఘటన స్థలంలో ఆటో ఆపి పక్కనే ఉన్న ఆసిఫ్ టీ స్టాల్ లో టీ తాగడానికి వెళ్ళాడు. ఇంతలోనే తన కళ్ళముందే ఆటోను ట్రాక్టర్ ఢీకొనడం చూసి హతాశ్యుడయ్యాడు. ట్రాక్టర్ డ్రైవర్ మద్యం సేవించి ఉన్నట్లు అక్కడ వాళ్ళు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు పనులను పరిశీలించిన ఆర్డీవో మధు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండల కేంద్రం లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించనున్న భూభారతి చట్టం అవగాహన సదస్సు కు సంబంధించిన పనులను బుధవారం ఆర్డిఓ డి మధు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టింది.గురువారం ఈ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్,భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరుకానున్నారు.అవగాహన సదస్సు కార్యక్రమానికి విచ్చేసే ప్రజలు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీవో మధు చెప్పారు.రైతులు తమ భూముల యొక్క సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలుసుకునేందుకు కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించుకోవాలని తహశీల్దార్ స్వాతి బిందు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి సి డిప్యూటీ తాహాశీల్దార్ అంజాద్ పాషా,ఆర్ ఐ తిరుపతిరావు, జూలూరుపాడు ఆర్ఐ సిహెచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వికలాంగుల కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం జిల్లా సూర్య మెజార్ న్యూస్ :**



బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం పరిధిలోనీ వెంకటాద్రి నగర్ నందు నిరుపేద వికలాంగురాలు గత కొంత కాలం క్రితం కింద జారిపడి కాలు ఫ్రాక్చర్ అయి ఇబ్బంది పడుతున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెల్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు.అలాగే వారికి వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లా వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.


# అంబేద్కర్ కలల సమాజాన్ని నిర్మించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం

**– బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ చింతల చెరువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు బిజెపి గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బిక్కులాల్ నాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రారంభించినారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూప శిల్పిగా ఖ్యాతి గాంచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు కాంగ్రెస్ పాలనలో గణనీయమైన వ్యతిరేకత ను ఎదుర్కొనాల్సి వచ్చిందని, ఆయన సామాజిక న్యాయం, సమానత్వం పట్ల చూపిన దృఢ సంకల్పాన్ని కాంగ్రెస్ లెక్క చేయలేదని, 1951 లో ఆయన ప్రతి పాదించిన హిందూ కోడ్ బిల్లుకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వకపోవడం, అంబేద్కర్ ను దేశ తొలి న్యాయ మంత్రిగా రాజీనామా చేయడానికి దారి తీసిందని, ఇది కేవలం వ్యక్తి గతంగా కాదు అది ఒక సంకల్పిత సామాజిక మార్పును అడ్డుకునే ప్రయత్నంకూడా అని అన్నారు. దీనికి పూర్తి భిన్నంగా భారతీయ జనతా పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలను గౌరవించి సామాజిక న్యాయం, అట్టడుగు వర్గాల సాధికారతతో కట్టుబడి పనిచేస్తుందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిడం, స్టాండ్ అప్ ఇండియా, పీఎం ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారా వెనుకబడిన వర్గాలకు మద్దతుగా నిలవడం దీనికి నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గానీ కాంగ్రెస్ నాయకులు గానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మీద వల్ల మాలిన ప్రేమను వలక బోస్తున్నారని గతంలో అంబేద్కర్ జీవించి ఉన్నత కాలం పార్లమెంట్లో కానీ, వారి మరణానంతరం గాని అంబేద్కర్ ను ఎన్ని అవమానాలపాలు చేశారో ఒకసారి గుర్తు చేసుకుంటే చాలా బాగుంటుందని ఎద్దేవ చేశారు. ఎందుకంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటుకు ఎన్నిక కాకుండా కాంగ్రెస్ అనేక కుట్రలు చేసిందనీ, బొంబాయి ప్రీమియర్ బీ.జీ ఖరే నేతృత్వంలో కాంగ్రెస్ చేసిన వ్యూహాత్మక ప్రయత్నాల కారణంగా డాక్టర్ అంబేద్కర్ పార్లమెంట్ కు జరిగిన తొలి ఎన్నికల్లో ఓడిపోయారని, దానికి కారణం ఎవరని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు చేసిన కుట్ర ఫలితంగా జోగేంద్రనాథ్ మండల్ మద్దతు వల్ల మాత్రమే ఆయన బెంగాల్ నుంచి ఎన్నిక కావలసి వచ్చిందని అన్నారు. బరిసాల్, జస్సోర్ – ఖుల్నా, ఫరీద్ పూర్ వంటి ప్రాంతాలను పాకిస్తాన్ కు అప్పగించాలని కుట్ర చేస్తుండడంతో అంబేద్కర్ మళ్ళీ ఎన్నిక కావలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో హిందూ మహాసభ నాయకుడు ఎంఆర్ జయశంకర్ తన పూణే సీటును ఖాళీ చేయడం ద్వారా అంబేద్కర్ తిరిగి పార్లమెంట్లో ప్రవేశించి భారత రాజ్యాంగ రూపకల్పలో తన పాత్రని కొనసాగించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటుకు రాకుండా నిలువరించే ప్రయత్నం అప్పుడు కాంగ్రెస్ నాయకులు చేశారని, 1952లో ప్రధానమంత్రి నెహ్రూ ప్రత్యక్ష పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులతో కలిసి ఎస్ కే పాటిల్, మరియు శ్రీపాల్ ఏ డాంగే నేతృత్వంలో నారాయణరావు కజ్రోల్కర్ అనే అనామక అభ్యర్థికి మద్దతిచ్చి డాక్టర్ అంబేద్కర్ ను ఓడించేందుకు ప్రయత్నించిందని, ఈ కుట్ర పూరిత చర్యలతో జరిగిన ఓటింగ్లో 74,333 బ్యాలెట్ పత్రాలు తిరస్కరించబడ్డాయని దీనిపై ఎన్నికల రద్దుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పిటిషన్ వేశారని అన్నారు. 1954 ఉప ఎన్నికల్లో డాక్టర్ అంబేద్కర్ కు వ్యతిరేకంగా అభ్యర్థిని నిలబెట్టి ఆయనను ఎన్నికలలో ఓడించే ప్రయత్నం చేసిందని అన్నారు. అంబేద్కర్ ఓడించిన అభ్యర్థి ఎన్ఎస్ కజ్రోల్కర్ కు 1970లో అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పద్మభూషణ్ ప్రధానం చేసిందని గుర్తు చేశారు. ఈ రకంగా అనేక విధాలుగా డాక్టర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానాల పాలు చేసిందని వారు విచారణ వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఎలాంటి అవమానాలు చేసిందో మనం ఒకసారి క్షుణ్ణంగా పరిశీలిస్తే అర్థమౌతుందని, వారు జీవితాతం చాలా దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొన్నారనీ, ఆఖరికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వారు మరణించిన సందర్భంలో ఢిల్లీలో దహనం సంస్కారాలకు అనుమతి నిరాకరించడమే కాకుండా ఢిల్లీ నుండి ముంబైకి వారి పార్థివ దేహాన్ని తరలించేందుకు ఉపయోగించిన విమాన ఖర్చుల బిల్లును సైతం వారి సతీమణికి పంపించిందంటే ఎంత నీచమైన చర్యకు పాల్పడ్డారో మనం ఒకసారి ఈ సందర్భంగా ఆలోచించాలి అన్నారు. ఆయన మరణాంతరం ఢిల్లీలో ఆయన నివాసాన్ని స్మారక చిహ్నం గా ప్రకటించేందుకు కూడా కాంగ్రెస్ ఇష్టపడలేదు, దశాబ్దాల పాటు ఆయన సేవలు విస్మరించిన కాంగ్రెస్ భారతరత్న పురస్కారాన్నీ కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించింది. పార్లమెంట్ సెంటర్ హాల్లో కనీసం ఆయన చిత్రపటం ఉంచేందుకు కూడా ప్రాధాన్యం ఇవ్వలేదు. ఇదేమంటే పార్లమెంట్ హాల్లో స్థలం లేదని పక్కన పెట్టేశారు. అంబేద్కర్ ఎన్నో అవమానాలను ఎదిరించి పార్లమెంట్లో ప్రవేశించి రాజ్యాంగ రూపకల్పనలో ఈ దేశ బావి భారత పౌరులు కొరకు నిర్మించిన అనేక అంశాలను కాంగ్రెస్ తుంగలో తొక్కిందన్నారు, నిత్యం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పనిచేస్తున్నమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ఎస్సీ, ఎస్టీలపై అనేక అగాయిత్యాలు జరిగాయని, దళితులకు సంబంధించిన అనేక సమస్యలను కాంగ్రెస్ విస్మరించిదని, సామాజిక న్యాయాన్ని కూడా వారికి దూరం చేసిందని అన్నారు. 1961 లో ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రులకు రాసిన లేఖలు రిజర్వేషన్లను తక్కువ ప్రమాణాలకు దారి తీసే చర్యగా అభివర్ణించారని, 1985లో రాజీవ్ గాంధీ రిజర్వేషన్లు మన సమాజాన్ని అస్తవ్యస్తం చేస్తాయని వ్యాఖ్యానించారనీ, అదేవిధంగా 1990లో రాజీవ్ గాంధీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ లోక్ సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారన్నారు. ఓబీసీల కొరకు తీసుకొచ్చినటువంటి రిజర్వేషన్లను ప్రతిపాదించిన కాక కలేల్కర్ కమిషన్ సిఫారసులు కూడా కాంగ్రెస్ తిరస్కరించిందని, రాష్ట్రాల్లో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ విషపూరిత కుట్రలు చేస్తుందని అన్నారు. ఎంతో మంది రాజ్యాంగ రూపకల్పనలో తలమునకలై ఈ దేశ భవిష్యత్తు కోసం కష్టపడి రాజ్యాంగం నిర్మిస్తే అదే రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందని దానికి నిదర్శనమే జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే అధికరణ 370 ను కాంగ్రెస్ ప్రవేశపెడితే దానిని అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకించారని, కాంగ్రెస్ ప్రభుత్వం దళితులు వెనుకబడిన వర్గాల హక్కులను విస్మరించి, ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే ప్రోత్సహిస్తుందని అన్నారు. నిజమైన అంబేద్కర్ వారసులుగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ఈ దేశం, ఈదేశ పౌరులు సుభిక్షంగా ఉండాలని, ప్రపంచానికి మార్గ నిర్దేశనం చేసే విధంగా ఉండాలని అంబేద్కర్ కోరుకున్నారో దానికి అనుగుణంగానే భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని, మా సిద్ధాంతం, మతం, అభిమతం, కూడా అదేనని ఈ సందర్భంగా వినోద్ రావు అన్నారు. నాటి విపి సింగ్ ప్రభుత్వంలో బిజెపి, వాజ్పేయి మద్దతుతోనే అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ప్రధానం చేశారని, ఎన్డీఏ అధికారంలో ఉన్నప్పుడు అంబేద్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14న రాష్ట్రీయ సమరసత దినంగా నిర్వహించాలని నిర్ణయించడం, అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబేద్కర్ ఎక్కడైతే జీవించారో అలాంటి ప్రదేశాలను పంచ తీర్థాల అభివృద్ధి అనే పేరుతో పెద్ద కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వారు జన్మించిన ప్రదేశాన్ని బహు– మధ్యప్రదేశ్, జన్మభూమి అని, వారు ఉన్నత విద్యను అభ్యసించిన ప్రదేశం లండన్ హౌస్ లండన్ ను శిక్షాభూమి అని, వారు బౌద్ధ మతాన్ని స్వీకరించ స్థలం నాగపూర్ ను దీక్ష భూమి, అని ఢిల్లీలో అంబేద్కర్ తుది శ్వాస విడిచిన ప్రదేశాన్ని మహాపరినిర్వాన భూమి, అని






వారు అంత్యక్రియలు జరిగిన పవిత్ర స్థలాన్ని స్మారక కేంద్రంగా చైతన్య భూమి, అని ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం చాలా గొప్పగా చేపడుతుందని అన్నారు. అంబేద్కర్ 125 వ జయంతి సందర్భంగా 125 దేశాల్లో సామాజిక న్యాయం, సమరసత వేడుకలు నిర్వహించిందని, పార్లమెంట్లో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయ, మంత్రిత్వ, శాఖలలో వారి విగ్రహం ఏర్పాటు చేసిందని అన్నారు. అదేవిధంగా రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా పాటిస్తుందని, ఆనాడు నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతదేశంలో డిజిటల్ పేమెంట్స్ ప్రవేశ పెట్టినప్పుడు భారతదేశంలో డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థ పనిచేయదని, దేశంలో అక్షరాస్య శాతం తక్కువ అని, సైబర్ నేరాలు పెరుగుతాయని, కాంగ్రెస్ నాయకులు వ్యంగ్యగా మాట్లాదితి దేశంలో ఆర్థిక సేవల కోసం భీమ్ యాప్ ను ప్రారంభించి అంబేద్కర్ ఆర్థిక దార్శనికతకు గౌరవం కల్పించామన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ ఓబీసీ వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ పేరుతో అనేక పథకాలు ప్రవేశపెట్టామని, కేంద్ర కేబినెట్ లో 27 మంది ఓబీసీ మంత్రులకు చోటు కల్పించామని, దళిత న్యాయమూర్తుల నియామకంతో దళితుల న్యాయ సమ్మతికి చర్యలు తీసుకున్నామని, ఎస్సీ, ఎస్టీలపై దాడులకు అడ్డుకట్ట వేసేందుకు రూపొందించిన షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలపై జరిగిన అణిచివేతల నివారణ చట్టం1989 నీ బీజేపీ ప్రభుత్వం 2016లో బలోపేతం చేసిందని, ఎస్సీబీసీ జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధత కల్పించామని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ ఫలితంగానే ఈనాడు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని 2023 లో నారీ శక్తి వందన్ బిల్లు పెట్టామని అన్నారు. మోడీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువచ్చి సామాజిక సమానత్వాన్ని నిశితంగా కొనసాగిస్తుందని, అంబేద్కర్ ఆశయాల సాధనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని చరిత్ర స్పష్టంగా చూపిస్తుందని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు సమానత్వాన్ని, సమ న్యాయాన్ని అందించడంలో ముందు వరుసలో ఉంటుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.జమ్మూ కాశ్మీర్, పహల్ గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి చాలా బాధాకరం అని ఇలాంటి దాడులు మళ్ళీ ఎప్పుడూ జరగకుండా ఉండాలంటే దేశ ప్రజలందరూ ఏకతాటి పై ఉండాలని సూచించారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తరువాత ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపుతున్నారని ఇది సహించని కొంతమంది కావాలనే ఈ దేశం మీద దాడులు నిర్వహిస్తున్నారని ఇక ఎంతో కాలం వారి ఆటలు సాగవని త్వరలోనే ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ కుంజాధర్మ,జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు,, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, కో కన్వీనర్ బాలరాజు, మెట్ట వెంకటేష్ భద్రాచలం,మండల అధ్యక్షులు శ్రీనివాస్, నాగబాబు,రామ్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గాం దాడి అత్యంత దారుణం

**– డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
పహాల్గంలో బైసరన్ లో జరిగిన ఉగ్రదాడి దారుణమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ,జమ్మూ కాశ్మీర్ లో నిన్న జరిగిన దాడిలో అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోవడం ఇది బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనం అని ఇలాంటి దాడులు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండే రాజ్యాంగాన్ని నెరవేర్చం చేయాలి రాజ్యాంగాన్ని మార్చాలి అనే ఆలోచన తప్పితే దేశ ప్రజలు వారి అవసరాలు ఈ ప్రభుత్వానికి ఏమీ పట్టవు ఇలాంటి దాడులు వల్ల అమాయక ప్రజలు మరణించడం చాలా దురదృష్టకరం ఈ



తప్పిదానికి పూర్తి బాధ్యత బీజేపీ ప్రభుత్వం మోడీ, షా లాదేనని ఈ ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని ఈ సందర్భంగా బిజెపి వ్యతిరేక విధానాలను ఖండించినారు మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఈ నెల 25వ జరిగే టి.జీ. ఈ జే ఏ సి ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే బైక్ ర్యాలీ

# ఉద్యోగుల సదస్సును మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయండి

### -టి.జీ.ఈ.జే.ఏ.సి మహిళా విభాగం పిలుపు




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
టిఎన్జిఓస్ భవన్లో ఖమ్మం జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీలోని అన్ని ఉద్యోగ సంఘాల మహిళా విభాగం నాయకుల మహిళా ఉద్యోగినిల సమావేశం జరిగింది .ఏప్రిల్ 25వ తేదీ టి.జీ. ఈ.జే .ఏ.సి.ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే బైక్ ర్యాలీని, ఉద్యోగుల సదస్సును మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహిళా విభాగం నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల కారణంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ద్రవ్యోల్బణం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో కరువు భత్యం (డియర్నెస్ అలవెన్స్ ) సకాలంలో మంజూరు కాకపోవడం, కూరగాయలు, పప్పులు, కిరాణా సరుకుల ధరలు గణనీయంగా పెరగడం వంటి అంశాలు ఉద్యోగుల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయని, ఈ సమస్యలు మహిళా ఉద్యోగులపై మరింత తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎందుకంటే వారు కుటుంబ బాధ్యతలను సమతుల్యం చేస్తూ ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, 2025లో తెలంగాణలో ద్రవ్యోల్బణం గణనీయంగా పెరిగింది అని ఈ ద్రవ్యోల్బణం ఉద్యోగుల జీతాల వాస్తవ విలువను తగ్గిస్తోంది, ఆదాయం ధరల పెరుగుదలతో సమానంగా పెరగడం లేదు.సాధారణంగా, ద్రవ్యోల్బణం ప్రభావాన్ని తగ్గించడానికి ప్రభుత్వం కరువు భత్యాన్ని మంజూరు చేస్తుంది. అయితే, తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం మంజూరులో జాప్యం,5 డి.ఏ లు పెండింగ్ ఉండటం భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదని కేంద్ర ప్రభుత్వం ద్రవ్యోల్బణ రేటును బట్టి కరువు భత్యాన్ని సవరిస్తూ ఎప్పటికప్పుడు డి.ఏలు మంజూరు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెనుకబడి ఉందని దీని వలన ఉద్యోగులు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఎందుకంటే జీతాలు రోజువారీ ఖర్చులను కవర్ చేయడానికి సరిపోవడము లేదని ఇది వారి ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది అని అన్నారు. చాలా మంది మహిళా ఉద్యోగులు కుటుంబ ఖర్చులను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారు. ధరల పెరుగుదల వల్ల వారు ఆర్థిక బడ్జెట్ను సమతుల్యం చేయడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు, పిల్లల విద్య, ఆరోగ్య ఖర్చులతో పాటు రోజువారీ ఖర్చులను నిర్వహించడం కష్టతరంగా మారింది. మహిళా ఉద్యోగులు ఎక్కువగా గృహ బాధ్యతలను కూడా చూసుకోవాల్సి ఉంటుంది. ధరల పెరుగుదల వల్ల వారు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఆహారం, ఇతర అవసరాలను సమకూర్చడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇది వారి మానసిక ఒత్తిడిని పెంచుతోంది.ఎక్కువ మంది మహిళా ఉద్యోగులు తమ జీతంపైనే కుటుంబాన్ని గడుపుతారు.తెలంగాణలో ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ద్రవ్యోల్బణం, కరువు భత్యం జాప్యం, ధరల పెరుగుదల వంటి సమస్యల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు వారి జీవన నాణ్యతను, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుని, ఉద్యోగులకు ఆర్థిక ఊరటనిచ్చే విధంగా విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్స్, రిటైర్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్ మంజూరు, పిఆర్సి అమలు చేయడం, మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిట్ ఆఫీసర్స్ మహిళా కార్యదర్శి పి సుధారాణి, టిఎన్జీవోస్ యూనియన్ ఉపాధ్యక్షురాలు ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శి ఎస్ రాధికా రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎన్.విజయ టీఎన్జీవోస్ మహిళా విభాగం చైర్పర్సన్ జి .మృదుల, కన్వీనర్ బివి.సుబ్బమ్మ, టీఎస్ యుటిఎఫ్ వైస్ ప్రెసిడెంట్ షమీ , కే.పద్మ, తెలంగాణ పిఆర్టియు మహిళా అధ్యక్షురాలు దిగుమర్తి శిరీష, ఎస్జీపిఏటి ఉపాధ్యక్షురాలు జి.లక్ష్మీ సుజాత, టిఎన్జీవోస్ మహిళా విభాగం జి .లక్ష్మి, ఎండి .హసీనా బేగం, టి.రమాదేవి, ఎం.పద్మావతి, ఎస్కే. బీజాన్ బీ,బి.వసంత, ఈ .జ్యోతి, ఎన్ .నాగమణి, ఎం కోమలి ఆర్ సుబ్బలక్ష్మి సిహెచ్ పద్మలత డి అరుణకుమారి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన నిర్భంధాలకు తగ్గేది లేదు..

### -తెలంగాణ రాష్ట్ర ప్రజాసమస్యలపై పోరాడుదాం -ఎమ్మెల్సీ తాతా మధు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్23)ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులతో నిర్భంధాలు, ఇబ్బ oదులు పెడుతుందని వాటికి తగ్గేది లేదని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు అన్నారు.బుధవారం కారేపల్లిలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చరిత్ర అంతా అణిచివేతల తోనే ముడిపడి ఉందని 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని నిర్భంధాలను అణిచివేసిందన్నారు. మలిదశ ఉద్యమంలో బీఆర్ఎస్ వ్యవస్థాపకలు కేసీఆర్ నాయకత్వంలో సచ్చుడో... తెలంగాణ వచ్చుడో అని తెగింపుతో తెలంగాణ యావత్తు పోరాటం చేయటం ద్వారా తెలంగాణ సాధించుకున్నామన్నారు. సాధించిన తెలంగాణను అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి రోల్ మోడల్గా నిలిపిన చరిత్ర కేసీఆర్దన్నారు. ప్రజలు హామీలతో వంచించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ 16 నెలలలోనే రాష్ట్రాన్ని దివాళా తీయించిందన్నారు. కాంగ్రెస్ పాలన దానిలో భాగస్వాములైన మంత్రులకే అర్థం కావటంలేదని ఎద్దేవా చేశారు. రుణమాఫీ అంటూ రైతులను నిలువునా ముంచారని ,రైతు భరోసా అమలు ఆగిపోయిందని,భూ భారతితో రైతులను భయ పెడుతున్నారనా్నరు.డిల్లీకి డబ్బుమూటలు పంపటానికి హైడ్రా డ్రామా, ఓయూ భూముల అమ్మకాలకు తెగబడ్డారన్నారు.రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమని, దానికి సన్నహకంగా ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్స బహిరంగసభ అని అన్నారు. బహిరంగ సభకు భారీగా తరలిరావాలని కోరారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వెంకిట్యాతండా బీఆర్ఎస్ గ్రామ అధ్య క్షులు భాస్కర్ ను పరామర్శించి ఆర్ధికసాయం చేశారు.

ఈకార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్,మాజీ వైస్ఎంపీపీ రావూరి శ్రీనివా సరావు,బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, నాయకులు అడపా పుల్లారావు,పిల్లి వెంకటేశ్వర్లు,బత్తుల శ్రీనివాసరావు, బానోత్ రాందాస్,జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు గ్రామంలో బడి బాట ర్యాలీ

**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ ఏప్రిల్ 23 :**



మండల పరిధి చెన్నూరు గ్రామంలో బుదవారం ముందస్తు బడిబాట ర్యాలీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది ప్లే కార్డులు మైక్ ద్వారా చెన్నూరు గ్రామం లో విస్తృత బారీ ర్యాలీ తీస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను చేర్పించాలని గ్రామస్తులను ఆయన కోరారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని గదికి 4 లైట్ లు,4 ఫ్యాన్లు, త్రాగు నీరు బాత్రూమ్ లో రన్నింగ్ వాటర్, ఉచిత నోట్ పుస్తకాలు 2 జతల దుస్తులు మధ్యాహ్న భోజనం లో పోషకాహారంగా వారానికి 3 కోడి గ్రుడ్లు రాగి జావా అందిస్తుందని, విచాలమైన ఆటస్థలం, డిజిటల్ విద్యా బోధన అందిస్తుందని, మేము టై,బెల్ట్, బూట్లు ఫోటో ఐడెంటిటీ కార్డ్ పాఠశాల బ్యాగ్ ఉచితంగా అందించి, ఆట పాటలతో కూడిన గుణాత్మక విద్యను అందిస్తామని వారికి తెలియజేస్తూ మీ పిల్లలను మా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని దంతాల కోరారుఈ బడిబాట ర్యాలీ కార్యక్రమం లో ఏ ఏ పీ సీ చైర్మన్ జి సునీత, ఉపాధ్యాయులు జి సీతారాం ఎస్ రాంబాబు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ హక్కుల నమోదు ప్రక్రియ కోసం రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి..

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### -నేలకొండపల్లి మండలంలోని గ్రామాల నుంచి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):/నేలకొండపల్లి, ఏప్రిల్ -23**
యియియియియియి-భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ మండలం నేలకొండపల్లిలో రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా బుధవారం వరకు గ్రామాలలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు.ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తు వివరాలు, ఏలాంటి భూ సమస్యలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కొత్త చట్టం ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ చట్టం అమలు పరిధిలో శాశ్వత పరిష్కారాలకు మార్గం సూచించారు. నేలకొండపల్లి మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. గత చట్టం కంటే కొత్త చట్టం లో మెరుగైన అంశాలు ఉన్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్డీసి, పాలేరు నియోజక వర్గ నోడల్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ శ్రీసువాస్, అధికారులు, తదితరులు ఉన్నారు.



# పహల్గాం ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం...






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకలపై దారుణంగా కాల్పులు జరిపి 26 మంది భారతీయులను చంపేయడం అత్యంత కిరాతక చర్య అని %ఎజూఎ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. బుధవారం %జజూఎ% పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో %చీూ% రోడ్ నిర్మల్ హృదయ్ హై స్కూల్ వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం ముసుగులో ఎవ్వరూ చేసినా వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి అని ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా చెప్పడం శోచనీయం అని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి దేశంలో వచ్చిన తర్వాత మత ఉన్మాద ఘటనలు పెరిగాయని, మత ఉగ్రవాదుల సంస్థలను నిలువరించేందుకు కేంద్రం ఏమి చర్యలు చేసిందో దేశ ప్రజలకు మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలపై ఆర్థిక భారాలు వేయడం, దేశాన్ని గుండుగుంతగా కార్పొరేట్ సంస్థలకు అమ్మేయడం చివరికి భారత పర్యటనకు రక్షణా కూడా ఇవ్వలేని పరిస్థితులను మోడీ ప్రభుత్వం తెచ్చింది అని తీవ్రంగా విమర్శించారు. ఇంటిలిజెన్స్ అధికారులు తీరు అత్యంత పేలవంగా ఉంది అని, కనీసం ఉగ్రవాదుల కదలికలను కూడా గుర్తించలేని పరిస్థితుల్లో ఇంటిలిజెన్స్ వుంది అని విమర్శిస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ఇటువంటి ఉగ్రవాదుల దాడులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని పార్టీల సహకారం ఉంటుంది అని, కానీ మోడీ ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని డిమాండ్ చేశారు . ప్రపంచంలో, భారత దేశంలో అది ఏ మతం ఉన్మాదం అయినా అందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. వెంటనే ఈ ఉగ్రవాదుల చర్యలపై విచారణ జరిపి గుర్తించి ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు %హీూ% జబ్బార్, దొంగల తిరుపతిరావు, %ూఖ% మీరా సాహిబ్, బండారు రమేష్, %చీ%.మనోహర్, మెరుగు సత్యనారాయణ , భుక్యా శ్రీనువాసురావు, వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, %ూఖ% నాగులు మీరా, వజేనేపల్లి శ్రీనువాసురావు, బి.ఉపేంద్ర , కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ డైరీ పై అవగాహన సదస్సు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధ వారం ఏపీఎం హరి నారాయణ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ డైరీ పై అవ గాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గేదెలు ఎంపిక, గేదెల పోష ణ, గేదెలకు దాన, గేదెలకు పచ్చి గడ్డి, ఇన్సూరెన్స్, సబ్సిడీ, హెల్త్ క్యాంపు, పాల ఉత్పత్తి , పాల కేంద్రాలు గురించి అవగాహన కల్పించారు. కొత్తగా ఇందిరా మహిళా డైరీలో సభ్యత్వం, వాటాదనం కావాలనుకునేవారు 2100 రూపాయలు చెల్లించి సభ్యత్వం నమోదు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రవ ంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్ద గోప వరం సొసైటీ అధ్యక్షులు శీలం.అక్కిరెడ్డి,మాజీ సర్పంచ్ జంగ. పులా రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ యన్నం సత్యనా రాయణరెడ్డి, సొసైటీ డైరెక్టర్ బాణాల శ్రీనివాసరావు, సిసి.శాంతి కుమారి, వివో ఏలు. కొత్తపల్లి. రాణి,మల్లు. వరలక్ష్మి, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

**-ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి**
**-భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**
**-నేలకొండపల్లి మండలం బుద్దారం, గువ్వలగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన నోడల్ అధికారిణి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):/నేలకొండపల్లి, ఏప్రిల్ -23**
భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం బుద్దారం, గువ్వలగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంద ని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుం దన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయిం చుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. బుద్దారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 69, గువ్వలగూడెం గ్రామానికి సంబంధించి 63 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్య క్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్)

**-పట్టణ అధ్యక్షుడిగా జీ.వి. లక్ష్మీనారాయణ ఎన్నిక**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం బార్ అసోసియేషన్ తో పాటు జిల్లాలో వివిధ బార్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికల్లో ఐఏఎల్ తరఫున గెలిచిన వారిని హెూటల్ సూర్యతేజ లో జరిగిన ఐఏఎల్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం లో వివిద బార్ అసోసియేషన్ లలో గెలుపొందిన సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఐఏఎల్ పట్టణ కమిటీ ఎన్నిక జరగగా పట్టణ అధ్యక్షుడిగా జీ.వీ.లక్ష్మీనారాయణ. ప్రధాన కార్యదర్శిగా ముమ్మడి సతీష్ ఎన్నికయ్యారు.వారితో పాటు ఆఫీస్ బేరర్స్ గా ఎం. డి. పర్వేజ్, ఆర్. ఎన్. నారాయణ స్వామి, రామ్మూర్తి.రెడ్డయ్య శివకుమారి,ఎస్.రాంబాబు, కోటేశ్వరరావు, టి. మధు, కె. మన్మధరావు, కె. మల్లేష్, బి.నాగేశ్వరావు తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో ఐఏఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ులు షేక్ లతీఫ్.గౌరవాధ్యక్షులు పారుపల్లి అమర చంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు , షేక్. నస్రీన్ పాల్గన్నారు.

# ఏప్రిల్ 25 న నిర్వహించే సకల ఉద్యోగుల బైక్ ర్యాలీ, సదస్సును విజయవంతం చేయండి ...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా (టి జి ఈ జె ఏ సి) ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన నిర్వహించే బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి ఎస్ యూ టీ ఫ్ మండల కమిటీ పిలుపునిచ్చింది.సాయంత్రం 4గంటలకు నూతన కలెక్టరేట్ నుండి టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ అనంతరం సాయంత్రం 6 గంటల నుండి టీఎన్జీవో ఫంక్షన్ హాల్ నందు ఉద్యోగుల సదస్సు నిర్వహిస్తున్నామని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ సోదర, సోదరీమణులందరూ హాజరై జిల్లా ఉద్యోగుల ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ,%జన%.వీరస్వామి, %వీ%. ప్రసాదరావు మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం త్వరగా టిజిఇజెఎసి తో సమావేశమై సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పలు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియస్ యుటియఫ్ నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు,జితేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన









**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ఖమ్మం నగరంలోని శివారు సీతారాంపురం దంసలాపురం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టితోలకాలకు రైతు ప్రాణం బలి

**-నాడు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**
**-నేడు చెరువులోకి దిగి ప్రాణం కోల్పోయిన రైతు**
**-అర్ధరాత్రి కి దొరకని మృతదేహం ఆచూకీ**
**-ఇకనైనా అధికారులు తీరు మారేనా?**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**



ప్రజలు కట్టే పన్నులతో లక్షల్లో జీతాలు తీసుకుంటున్న అక్రమ మార్గం ఎంచుకోవడంతో పాటు విధి నిర్వహణలో అలసత్వాన్ని ప్రదర్శించడంతో ఇది అదునుగా భావించిన కొంతమంది అక్రమార్కుల ఆగడాలకు ఎంతోమంది సామాన్యులు బలవుతున్నారు. వివరాల్లోకెళ్తే తల్లాడ మండల పరిధిలోని ముద్దునూరు-రంగాపురం గ్రామాల మధ్యన ఉన్న చెరువులో కొంతమంది అక్రమార్కులు అనుమతులు లేకుండా యాంత్రిక పరికరాలతో సుమారు 15 అడుగుల లోతు పెట్టి మట్టి తొలకాలు జరిపారని,ఈ అక్రమ మట్టి తోలకలపై గతంలో గ్రామస్తులు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వలన నేడు నీటితో ఆ చెరువు నిండుకుండలా మారిందని రైతులు అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో సేద తీరటానికి వెళ్లిన మూగజీవాలు అక్రమార్కుల ఆగడాల వల్ల ఏర్పడిన గుంతల పడి ప్రాణాపాస్థితిలో కొట్టుమిట్టాడుతుంటే గమనించిన ముద్దునూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంప్లాయ్,ప్రస్తుతం వ్యవసాయం చేసుకంటూ జీవనం కొనసాగిస్తున్నా రైతు కాకర్ల అప్పారావు మూగ జీవిని కాపాడి తన ప్రాణాలను వదిలాడని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధిత శాఖ అధికారులు అలసత్వమే కారణమని రెండు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. అదే అక్రమ మట్టి తోలకాలపై ఫిర్యాదు అందిన వెంటనే అధికారులు స్పందించి ఉంటే నేడు రైతు ప్రాణం పోయిండేది కాదని రైతులు సంబంధిత శాఖ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక నేను శవాలపై పేళాలు ఏరుకునే విధంగా కాకుండా కనీసం ప్రజల పన్నులతో తీసుకుంటున్న జీతానికైనా న్యాయం చేసి విధులు సక్రమంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# భూసార పరీక్షలు తప్పక చేయించాలి..

**- అప్పుడే భూమిలో పోషకాల లెక్క తెలుస్తుంది**
**- ఏ మందులు ఎంత మోతాదులో వాడాలో తెలుస్తుంది**
**- ప్రతి రైతు తప్పకుండా భూసార పరీక్ష చేయించాలి**
**- కిష్టాపురం, పోచారం గ్రామాలలో అవగాహన సదస్సు**
**- హాజరైన కూసుమంచి ఏడీఏ సరిత**





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:**

భూసార పరీక్షలతో భూమిలో ఉన్న పోషక విలువలు తెలుస్తాయని కూసుమంచి ఏడీఏ సరిత అన్నారు. బుధవారం కూసుమంచి మండలంలోని కిష్టాపురం, పోచారం గ్రామాలలో వ్యవసాయ శాఖ, డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భూసార పరీక్షను నిర్వహించి విశ్లేషణ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏడీఏ సరిత మాట్లాడుతూ భూసార పరీక్షలను ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా చేయించుకోవాలని ఈ విధంగా చేయించుకోవడం వల్ల మన భూమిలో పోషక విలువలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని, దానినిబట్టి అదనంగా ఏ మోతాదులో పోషకాలను అందించాలి, ఏ ఎరువులను ఎంత మేర వాడాలి అన్నది తెలుస్తుందని వివరించారు. డిజిటల్ గ్రీన్ సంస్థ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహించబడతాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూసార పరీక్ష విశ్లేషణ పత్రాన్ని 15 నిమిషాల్లో రైతుకు అందజేస్తామని డిజిటల్ గ్రీన్ లీడ్ కో ఆర్డినేటర్ యశోద తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ ఈ భూసార పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నందున ప్రతిఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో వాణి, ఏఈఓలు ప్రియాంక, సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రవాదుల దాడి పాశావీక చర్య

**-మంద వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**



ఖమ్మం (సూర్య బ్యూరో):

జమ్ము కాశ్మీర్ పహల్గాంలో అత్యంత క్రూరంగా దాడి చేసి 26 మంది భారతీయ పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన పాశవిక చర్యని ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఈరోజు ఓ ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడిగి మరీ కాల్పులు జరిపి, దొరికిన వాళ్లను దొరికినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహోమం సృష్టించిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా అభివర్ణించారు. 26 మంది ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రముఖలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ కు చెందిన టెర్రరిస్ట్ గ్రూప్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టెర్రర్ దాడికి యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోందని. మతం ముసుగులో హిందూ మతం అడిగి మరీ హతమార్చడం అత్యంత ఆటవీక చర్యని అన్నారు.ఈ దాడి తీవ్రమైన దిగ్భ్రాంతికరం. ఇది అమానవీయ చర్య, క్షమించరానిదని. ఉగ్రదాడులకు పాల్పడే వారిపై యావత్ దేశం ఐక్యంగా పోరాడుతుందని. జమ్మూ కాశ్మీర్ లో సాధారణ పరిస్థితి కొరకు ప్రభుత్వం కృషి చేయాలని. పౌరుల ప్రాణాలకు పగడ్బందీ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మతం ముసుగులో భారత్ పై దాడులు చేసే వారి పట్ల భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరారు.

## విశ్వహిందూ పరిషత్ - ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జమ్మూకాశ్మీర్ పహల్ గాం దుర్ఘటనలో ప్రాణాలు కొల్పోయిన హిందూవులకు నివాళులర్పిస్తూ , మతం అడిగి మరి ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను తక్షణమే శిక్షించాలని కోరుతూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి శాంతియుత ర్యాలీ ని నిర్వహించారు . జమ్ముకశ్మీర్ పహల్గామ్లో జరిగిన ఉగ్రవాదుల దాడి చాలా బాధాకరం అని కాల్పుల్లో గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని , మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బోనాల రామకృష్ణ , విభాగ కార్యదర్శి బాలాజీ , ఉపాధ్యకుడు శ్రీనివాస్ , కార్యదర్శి కృష్ణ , కోశాధికారి రవి , దుర్గవాయిని , మాతృశక్తి సభ్యులు మరియు తదితరులు పాల్గోన్నారు .

## ఆడబిడ్డ పుడితే అదృష్టంగా భావించాలి..

**కూసుమంచి తహసీల్దార్ కరుణ శ్రీ**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...:**



ఆడబిడ్డ పుడితే అదృష్టంగా భావించాలని కూసుమంచి తహసీల్దార్ కరుణ శ్రీ అన్నారు. బుధవారం మాఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ఇద్దరు ఆడపిల్లలకు జన్మనిచ్చిన బొల్లెద్దు సౌజన్య, రాహుల్ దంపతులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కరుణ శ్రీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశానుసారం జిల్లాలో ఏ దంపతులకు ఇద్దరు ఆడబిడ్డలు పుడితే ఆఇంట్లో అధికారులంతా పండుగ చేయాలని సూచించారన్నారు. అందులో భాగంగానే తిరుమలాయపాలె ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో కవిత సారధ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే పండుగ చేసి చూపించాలని సూచించారు. ఈ సందర్భంగా దంపతులను శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్లు ఉమ, రమాదేవి, సువర్చల, ఏఎన్ఎం ఉపేంద్రరాణి, అంగన్ వాడీ టీచర్లు ధనమ్మ, సలీమా, రమ, రేణుక, ఆశాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దామోదర్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లి పట్టాభి రామ్ నూతన గృహాన్ని సందర్శించిన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు-సూర్య మేజర్ న్యూస్...:**





కల్లూరు మండలం లింగాల గ్రామానికి చెందిన దేవరపల్లి నాగప్రసాద్ కుమారుడు, బీఆర్ఎస్ నాయకుడు దేవరపల్లి పట్టాభిరామ్ నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశం ఇటీవల ఘనంగా జరిగింది కాగా బుధవారం నాడు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేకంగా వారి నివాసానికి విచ్చేసి కుటుంబసభ్యులను ఆత్మీయంగా పలకరించి గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో...... స్థానిక నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారుఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ బాబు, లక్కినేని రఘు,మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, కాటమనేని వెంకటేశ్వర్లు, పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, నందిగామ ప్రసాద్, కొండలరావు, కనకరావు, చావా వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు సుబ్బారావు, గంగవరపు శ్రీను, సారబు వెంకటేశ్వరరావు, రాయి సూర్యనారాయణ, నామ రాధమ్మ, వీరయ్య, అయ్యదేవర రాధాకృష్ణ, ఉప్పు సుబ్బారావు, సి.హెచ్ కిరణ్ కుమార్, కళ్యాణ్ కిషోర్, మౌర్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు-సూర్య మేజర్ న్యూస్...:**



కల్లూరు మండలం చిన్నకోరుకొండి గ్రామంలో బుధవారం యాసా భాగ్యలక్ష్మి (కీ"శే"యాసా రామకృష్ణ) కుమారుడు పవన్ కుమార్ వివాహం కందుల ప్రసాద్-విజయలక్ష్మి వారి కుమార్తె శ్రావణితో జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ బాబు, లక్కినేని రఘు,మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, కాటమనేని వెంకటేశ్వర్లు, పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, నందిగామ ప్రసాద్, కొండలరావు, కనకరావు, చావా వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు సుబ్బారావు, గంగవరపు శ్రీను, సారబు వెంకటేశ్వరరావు, రాయి సూర్యనారాయణ, నామ రాధమ్మ, వీరయ్య, అయ్యదేవర రాధాకృష్ణ, ఉప్పు సుబ్బారావు, సి.హెచ్ కిరణ్ కుమార్, కళ్యాణ్ కిషోర్, మౌర్య పాల్గొన్నారు.

## సున్నం మహేష్‌ను సన్మానించిన విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు



**జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్)–** ఇంటర్ ఫలితాల్లో 995 మార్కులు సాధించిన సున్నం మహేష్ ను జూలూరుపాడు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. సంఘం సభ్యులు బుధవారం మహేష్ నివాసానికి వెళ్లి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 995 మార్కులు సాధించినందుకు అభినందనలు తెలిపి స్వీట్లు తినిపించారు. మహేష్ తల్లిదండ్రులు పిచ్చా చారి,నాగమణి లకు శుభాకాంక్షలు తెలిపి మహేష్ చదువులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం వ్యవస్థాపకులు తిప్పర్తి శివ,మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు ఎలబాక శ్రీనివాసరావు, రిటైర్డ్ పిఈడి సున్నం రామకృష్ణ చారి,కాసర్ల మంగాచారి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 18వ సారి రక్తదానం చేసిన చేతన్ మీ సేవ నిర్వాహకులు

### మానవత్వాన్ని చాటుకున్న భూక్య రంజిత్ నాయక్



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్–** 18వ సారి రక్త దానంచేసి భద్రాచలం పట్టణంలోని చేతన్ మీసేవ నిర్వాహకులు భూక్య రంజిత్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. భద్రాచల పట్టణంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ రోడ్ లో గల ఉదయ హాస్పిటల్ లో అశ్వాపురం మండలం రామచంద్రపురం సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులు రైతు సంఘం నాయకులు కామ్రేడ్ బద్దం సెంబిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. రక్త పరిమళం తక్కువగా ఉండటంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూచించారు. రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న సమాచారాన్ని అందుకున్న చేతన్ మీసేవ నిర్వాహకులు భూక్య రంజిత్ నాయక్ వెంటనే స్పందించి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేయించి అనారోగ్యంతో బాధపడుతున్న సెంబిరెడ్డిని ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వాహకులు బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెండింగ్ ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలి

### బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు రెండు వారాల పెండింగ్‌లో ఉన్న కూలీల బకాయిలను చెల్లించాలని భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు కనీస సౌకర్యాలను కల్పించడం లేదని ఆరోపించారు. పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు లేక, సేద తీరేందుకు టెంట్ సౌకర్యం లేక కూలీలు ఎండలోనే మండిపోతున్నారని పనిచేసిన పేమెంట్ చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూలి డబ్బులు చెల్లించకపోవడంతో తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో అంకుబాబుకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుణ్యానాయక్, కవిత, కళ, చిట్టమ్మ, షిఫియా తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిలో పేరెంట్స్, టీచర్స్ ఎంతో కీలకం

### డిఇఓ వెంకటేశ్వర చారి




**బూర్గంపాడు, సూర్య( మేజర్‌న్యూస్)–** విద్యాభివృద్ధిలో పేరెంట్స్... టీచర్స్ ఎంతో కీలకమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి అన్నారు. బూర్గంపాడు మండలంలోని అంజనాపురం ఎంపీపీఎస్ పాఠశాలలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజనాపురం పాఠశాలలో జరుగుతున్న ఏ వన్ ప్రోగ్రాం గురించి విద్యార్థులు తల్లిదండ్రులతో చ ర్చించి మాట్లాడి పాఠశాల గురించి ఆయన వివరించారు.అంజనాపురం పాఠశాల అభివృద్ధి ప థంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్నట్లు ఆయన అన్నారు. పాఠశాల చాలా అందంగా మంచి వాతావరణంలో మంచి హెడ్మాస్టర్, టీచర్స్ మీకు ఉన్నారని తల్లిదండ్రులతో ఆయన పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. డిఈఓ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్, విద్యార్థు లకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ వేసవి సెల వులలో వాటిని రాసే విధంగా సూచనలు చేశా రు.అలాగే ఐదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ డే సందర్భంగా కేక్ కట్ చేసి వారి సమక్షంలో విద్యార్థులకు ఆహ్లాదాన్ని పంచడం జరిగింది. ఈ సందర్భంగా డిఇఓను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్,హెచ్.ఎం. టి. కిషన్‌రావు, ఉపాధ్యాయులు టి.బాబు రావు, ఎస్. శంకర్,ఎస్. సునీత,బి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండించిన యెర్రా కామేష్



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)–** హైదరాబాద్ జమ్మూ కాశ్మీర్ లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నట్లు జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. విశ్రాంతి కోసం కాశ్మీర్‌కి వెళ్లిన నిర్దోష పర్యాటకులపై ఈ దాడి మానవతా విలువలపై జరిగిన దాడిగా మేము భావిస్తున్నామని,ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి జేబీపీ తరపున ఘన నివాళులు అర్పిస్తున్నామని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు మనఃపూర్వక సానుభూతి తెలియజేశారు.దేశ భద్రతపై ఉగ్రవాదులు గుప్పిస్తున్న దాడులను తీవ్రంగా ఎదుర్కోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే గట్టి చర్యలు తీసుకోవాలి. ఉగ్రవాదాన్ని పెంపొందించే శక్తులపై నిష్ఠూరంగా ఎదురుదాడి చేయాలని డిమాండ్ చేశారు.జేబీపీ, మానవ హక్కులు,సామాజిక సమానత్వం,శాంతి పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్న పార్టీ అని ప్రజల ప్రాణాలు కాపాడే బాధ్యతను ప్రభుత్వ యంత్రాంగం మరింత దీర్ఘంగా నిర్వర్తించాలని కోరారు.

## విద్యార్థులను అభినందించిన కురుమ పెద్దలు...





**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మంచి మార్కులు సాధించిన అచ్చన, ప్రిన్స్,కంచు హర్షవర్ధన్ లను ఖమ్మం జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం మల్లేశం, ప్రధానకార్యదర్శి పగడాల మధు విద్యార్థులను సన్మానించారు. మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన ఆచన వెంకటకృష్ణ అనుష ల కుమారుడు ప్రిన్స్ కేంద్రీయ విద్యాలయం వారు నిర్వహించిన పోటీ పరీక్షల్లో సీట్ సాధించాడు. కంచు ప్రసాదరావు రమాదేవి కుమారుడు హర్ష వర్ధన్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో 1000 మార్కులు కు గాను 989 మార్కులు సాధించిన సందర్భంగా బుధవారం గ్రామంలో ఓ శుభకార్యక్రమానికి హాజరై మెరిట్ సాధించిన విద్యార్థులను అభినందించి స్వీట్స్ తినిపించి ఉన్నతమైన ఆలోచనతో ముందుకు పోవాలని ఆ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ఖమ్మం జిల్లా నాయకులు మాయారా గంగయ్య, బండారు రాంబాబు, మాయర మధు పాల్గొన్నారు.

## పేదలకు ఓఆర్ఎస్ పంపిణీ చేసిన "మునిగడప"





**కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, సీనియర్ న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా కొత్తగూడెం బస్టాండులో పేదలకు, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందే వారికి150 మందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. నిత్యం ప్రజాక్షేత్రంలో సామాజిక బాధ్యతతో మెలిగే సీనియర్ న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు తన వంతు సహాయర్థం పేద ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక న్యాయవాదిగా ప్రజలకు సేవలు అందించడం తనకు దక్కిన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది తోట మల్లేశ్వరరావు, జియో ఉల్ హసన్, సబ్బని పాపారావు, ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లగడపాటి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** జమ్ము కాశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ శ్రీనగర్ మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మండలపరిధిలోని శ్రీనగర్ 5వ వీధిలోని శ్రీ వెంకటేశ్వర టెంట్ హౌస్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సూర్యచంద్రులున్నంతవరకు షేక్స్పియర్ కీర్తి అజరామరం

### సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచ ఆంగ్ల సాహిత్యంలో అద్భుతమైన ప్రతిభతో, అపార భాషాపరిజ్ఞానంతో, అమోఘమైన శైలిలో అనేక నాటకములు వ్రాసిన ప్రపంచ ప్రఖ్యాత నాటక రచయిత, కవి విలియం షేక్స్పియర్ కీర్తి జగత్తులో సూర్యచంద్రులున్నంతవరకు చిరస్థాయిగా వుంటుందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్.వి.సూర్యనారాయణ ప్రశంసించారు.ఏప్రిల్ 23వ తేది షేక్స్పియర్ జయంతి సందర్భంగా ఆంగ్ల సాహిత్యంలో షేక్స్పియర్ మేధా సంపత్తిని గురించి ఆయన సూర్య దినపత్రిక ప్రతినిధికి తెలియజేసారు. 1564 ఏప్రిల్ 23వ తేదీన ఇంగ్లాండ్లో వార్విక్షైర్ స్ట్రాట్ఫోర్డ్ అపాన్ అవాన్లో జన్మించిన షేక్స్పియర్ తన విశేషమైన మేధాసంపత్తితో ఎన్నో నాటకాలను వ్రాసి ప్రపంచ సాహిత్యంలో ఒక విశిష్టమైన స్థానాన్ని పొందారని ఆయన తెలిపారు. షేక్స్పియర్ వ్రాసిన నాటకములు నిష్ణాతులైన పండితులపై కూడా చెరగని ముద్ర వేసాయని, ఆంగ్లభాషలో 37 నాటకాలను తనదైన గొప్ప శైలిలో రచించి ప్రపంచవ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలను పొందడమే కాకుండా సాహితీప్రియుల హృదయాలను చూరగొన్నారని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది గొప్ప కవులున్నప్పటికీ ఆంగ్ల సాహిత్య ప్రపంచంలో షేక్స్పియర్ అగ్రగణ్యుడని, ఎన్నిసార్లు చదివినా మళ్ళీ మళ్ళీ చదవాలనిపించే ఆయన నాటకాలలో రచనాశైలి, భాషా నైపుణ్యత, పాత్రల ఔన్నత్యం వర్ణింపనలవి కాదని తెలియజేసారు. షేక్స్పియర్ రాసిన నాటకాలపై ఎంతోమంది పరిశోధనలు చేసారని, ప్రపంచ ఆంగ్ల సాహిత్యంలో షేక్స్పియర్ ఒక పరమోన్నత శిఖరమని ఆయన కీర్తించారు. నాలుగు శతాబ్దాల క్రితం విలియం షేక్స్పియర్ రాసిన నాటకాల్లోని విషయాలు నేటికీ నిత్యసత్యాలుగా ప్రకాశిస్తున్నాయని ఆయన స్పష్టం చేసారు. షేక్స్పియర్ రాసిన నాటకాలు ఒక కాలానికి పరిమితం కాదని, అవి అన్ని కాలాలను వర్తిస్తాయని, అవి ఎప్పటికీ అక్షర సత్యాలుగా విరాజిల్లుతాయని తెలిపారు.జూలియస్ సీజర్, 'ది మర్చంట్ ఆఫ్ వెనిస్', 'ఆంటోనీ అండ్ క్లియోపాత్ర', 'ది టెంపెస్ట్', 'యాజ్ యు లైక్ ఇట్', 'మిడ్ సమ్మర్ నైట్స్ డ్రీమ్', 'కామెడీ ఆఫ్ ఎర్రర్స్', 'సింబలిన్' మొదలగు అద్భుతమైన నాటకాలను షేక్స్పియర్ రాసారని ఆయన తెలిపారు. షేక్స్పియర్ రాసిన నాటకాలలో 'హ్యామ్లెట్', 'మేక్బెత్', 'ఒథెల్లో', 'కింగ్లియర్' అను నాలుగు నాటకాలు గొప్ప ట్రాజెడీలుగా ప్రసిద్ధిచెందాయని ఆయన వివరించారు. ప్రపంచంలోనే గొప్ప ఆంగ్ల నాటక రచయితగా ప్రసిద్ధిచెందిన షేక్స్పియర్ రాసిన నాటకాలు ప్రతిభావంతులైన విద్యావంతులను కూడా ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఆ నాటకాలను చదివి వాటిలోని విశేషాలను గ్రహించాలని, ఆ నాటకాల్లోని పాత్రల ఔన్నత్యాన్ని, భాషా నైపుణ్యాన్ని అర్థం చేసుకొని మరువలేని మధుర వాక్యాలను గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. షేక్స్పియర్ రాసిన నాటకాలు అమూల్యమైనవని, వాటి విలువను మాటల్లో చెప్పలేమని, వాటిలోని ప్రతి వాక్యం మానవ జీవితానికి ఎంతో స్ఫూర్తినిస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. భారతదేశంలో కవికుల గురువైన మహాకవి కాళిదాసును 'షేక్స్పియర్ ఆఫ్ ఇండియా'గా వర్ణిస్తారని ఆయన తెలియజేసారు.

# సూరారం, ఒంటిగుడిశ రహదారికి మహర్దశ

### ఏన్కూర్ మాజీ ఎంపీపీ వరలక్ష్మి చొరవతో రూ 3 కోట్లతో బిటి రోడ్డు

### లక్ష్య సాధనలో మడమ తిప్పని మహిళా నేత



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని సూరారం వంటి గుడిసె రహదారి ఎట్టకేలకు అభివృద్ధికి నోచుకుంది. ఏన్కూర్ మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి చొరవతో ప్రభుత్వం సుమారు 3 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ 3కోట్లను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా స్థానిక గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి రోడ్డు మంజూరయ్యే విధంగా తన బాధ్యతను నిర్వర్తించి విజయం సాధించారు. తన ఎంపీపీ పదవి గడువు ముగిసినా తనను నమ్ముకున్న ప్రజల కోసం అనునిత్యం తపిస్తూ తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి వరలక్ష్మి పనిచేసారు.తనకు గత ప్రభుత్వ పెద్దలు సహకరించకపోయినా ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని మనోవేదనకు గుర్కె తనకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకొని జాతీయ గిరిజన తెగల కమీషన్ కు లేఖల ద్వారా ఫిర్యాదులు పంపించారు.ప్రస్తుత రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఫిర్యాదు చేసి గత పది సంవత్సరాల నుండి గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం మౌళిక సదుపాయాల కల్పన కోసం జూలూరుపాడు మండలంలోని సూరారం గ్రామం నుండి ఒంటిగుడిశ వరకు ఎస్టి ఎస్డిఎఫ్ నిధుల ద్వారా రోడ్డు నిర్మాణం చేయుటకు అనుమతులు సాధించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని అరెం వరలక్ష్మి కోరుతున్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా కొత్తగూడెంలో భారీ నిరసన ప్రదర్శన





### కుల మతాలకతీతంగా ప్రదర్శనలో పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలు

### గణేష్ టెంపుల్ సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ

### ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న నినాదాలు

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** జమ్ము కాశ్మీర్ లో పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పులు మారణ కాండకు నిరసనగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శన జరిగింది. బుధవారం జరిగిన ఈ ర్యాలీలో కులమతాలకు అతీతంగా పాల్గొని ముష్కరులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రతి ఒక్కరూ క్యాండిల్ చేత పట్టుకొని ఈ ప్రదర్శనలు పాల్గొన్నారు. జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న 370 ఆర్టికల్ రద్దు చేసిన సుమారు ఐదు సంవత్సరాలు పాటు నోరు మే ద పని పాకిస్తానీ ముష్కరులు జమ్ము ప్రాంతానికి విహారయాత్రలో పాల్గొన్న ప్రజలపై ఒక్కసారిగా దాడులు నిర్వహించి ఆ ప్రాంతాన్ని నెత్తురు గడ్డగా మార్చడాన్ని నిరసిస్తూ నిరసన కారులు ప్రదర్శన చేశారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో తంగి రోడ్డులో గల గణేష్ టెంపుల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎంజి రోడ్, రైల్వే స్టేషన్, సింగరేణి సూపర్ బజార్, రైల్వే అండర్ బ్రిడ్జి మీద మీదుగా బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్తూపం వరకు చేరింది. గణేష్ టెంపుల్ సెంట్రింగ్ నుంచి బయలుదేరినఈ ర్యాలీకి రోడ్డుకు ఇరువైపుల ప్రజలను అభివాదాలు చేసారు. పాకిస్తాన్ డౌన్ డౌన్, ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి ప్రదర్శకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా బిజెపి నాయకులు రంగా కిరణ్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, వెల్లంకి పూర్ణచంద్రరావు, శ్రీనివాస్, లక్ష్మణ్ అగర్వాల్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిసిన కరకగూడెం ఎస్సై నాగేశ్వరరావు



**కరకగూడెం, సూర్య (మేజర్న్యూస్)–** మండల పర్యటనలో భాగంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును నూతన ఎస్ఐ పీవీ నాగేశ్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కరకగూడెం ఎస్ఐగా పీవీ నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామస్వామి వారి చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు బహుకరించారు.నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పీవీ నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఉత్తమ సేవలందించాలన్న ఆశయంతో నూతన ఎస్ఐ తన విధులు నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు.

# జమ్ము కాశ్మీర్ ఉగ్ర దాడికి ఖండన



**కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య (మేజర్ న్యూస్)–** జమ్ము కాశ్మీర్లోని పహల్గంలో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ కొత్తగూడెం పట్టణంలోని 10వ వార్డు మాజీ కౌన్సిలర్లు మునిగడప పద్మ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్, సీనియర్ న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమాయకులైన పర్యటకులపై ఉగ్రవాదుల దాడి సహించరానిదని, దీనికి ఖచ్చితమైన సమాధానం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇక కొవ్వొత్తుల ర్యాలీలో స్థానిక ప్రజలు పెద్ద అజరయ్య ,మార్తమ్మ, హేమలత ,రాజేశ్వరి, రాజ్యలక్ష్మి, పాముల కోటేశ్వరి ,సుధాకర్, జావిద్ ,కిరణ్, రాజేశ్వరరావు, మహబూబ్,యాకూబ్ అలీ,తదితరులు ఎత్తున పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా సింగరేణి జీఎం ఆఫీస్ కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ నందు జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి అరవింద్, దివ్యశ్రీ ల వివాహ వేడుక దామెర మండలం హనుమకొండ నందు జరుగుతున్న వివాహ వేడుకకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ హాజరై నూతన వధూవరులకు ఆశీర్వాదాలను, శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తో పాటు జీఎం ఆఫీస్ పిట్ సెక్రెటరీ సిహెచ్ సాగర్, ఐఎన్టియుసి ప్రతినిధులు చిలక రాజయ్య, , పోచం శ్రీనివాస్, కలవల శ్రీనివాస్, భరత్, నాగరాజు, కుమార్, వెంకటేశ్వర్లు, సురేష్, అలాగే సింగరేణి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# వెంకట్ ఫ్యాన్స్ అకాడమీ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక జగదాంబ సెంటర్లోని ఎమ్మార్జీ నారాయణ స్కూల్ నందు ఏర్పాటుచేసిన వెంకట్ డాన్స్ అకాడమీని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మంగళవారం నాడు ప్రారంభించారు. వేసవికాలం సెలవుల్లో పిల్లలు డాన్స్ నేర్చుకుని తమ ప్రతిభను పెంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వెంట ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ జే వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, శంకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్లో ఉగ్రదాడికి నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ..



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– కాశ్మీర్లో ఉగ్రదాడికి నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని విచ్చిన్నం చేసే ప్రయత్నం ఎవరు చేసినా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం సహించదని వాళ్ళని కూకటి వేళ్ళతో అంతం చేయడమే లక్ష్యమని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు తొత్తులుగా పనిచేస్తున్న వారిని ఈ దేశంలో చోటు లేదని ఘాటుగా స్పందించాలి ఈ దేశంలో పుట్టి ఈ దేశంలో పెరిగి పరాయి దేశాన్ని పొగుడుతున్న వారిని వెంటనే ఈ దేశ చట్టాల ప్రకారం శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైడిపాటి రవీందర్, రాయుడు నాగేశ్వరరావు, ఓబీసీ నాయకులు జటం కృష్ణ, లక్ష్మీదేవి మండలాధ్యక్షుడు గాంధీ నాయక్, కొత్తగూడెం మాజీ పట్టణ అధ్యక్షుడు జీవీకే శివ,గుంపుల మహేష్, విద్యాసాగర్,గొడుగు శ్రీధర్ యాదవ్, బలగం శ్రీధర్,పట్టణ మహిళా అధ్యక్షురాలు గుడా విజయ, బోయిన వేణు, కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి గోపి, కిరణ్, సందీప్, సాయి పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో టూరిస్టులపై ఉగ్రదాడిని ఖండించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – జమ్మూ కాశ్మీర్‌లో నిర్దోష టూరిస్టులపై జరిగిన క్రూర ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఈ రోజు కొత్తగూడెం బార్ అసోసియేషన్ తరపున అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక పర్యాటకులకి ఘన నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనం పాటించారు. వారి కుటుంబాలకు బార్ అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సభలో సభ్యులు మాట్లాడుతూ దేశ భద్రతకు భంగం కలిగించే ఇలాంటి కిరాతక చర్యలను ఏమాత్రం సహించరాదని, ఇటువంటి ఘోర దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకొని, దేశ ప్రజల ఆత్మవిశ్వాసాన్ని నిలుపుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో, న్యాయవాదులు ఈ రోజు విధులకు దూరంగా ఉండి, నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, క్రీడల కార్యదర్శి ఉప్పు అరుణ్, మహిళా కార్యదర్శి అడపాల పార్వతి సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## చీకటి కార్తీక్‌ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ శ్రేణులు



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ కేశవాపురం జగన్నాధపురం కనకదుర్గ దేవస్థాన పాలకమండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన చీకటి కార్తీక్ ను యూత్ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గులాం మతిన్, తాటి పవన్, కసనబోయిన రామ్మూర్తి, శివ, మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కాశ్మీర్ హత్యాకాండకు ఖండన

### సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజాపంథా)



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– లష్కరే తోయిబా అనుబంధ సంస్థ "ది రెసిస్టెన్స్ ఫ్రంట్ నిన్న పహెల్గామ్లో జరిపిన భయంకరమైన ఉగ్రవాద దాడిని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్–లెనినిస్ట్) మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ. టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ లు నిర్ద్వంద్వంగా ఖండిస్తోందని అన్నారు.ఈ దాడిలో ఇద్దరు విదేశీయులు, ఇద్దరు స్థానికులు సహా కనీసం 26 మంది మరణించారు. గాయపడిన వారిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉందని, భారత కమ్యూనిస్టు పార్టీ (ఎం.ఎల్) మాస్ లైన్ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోందని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నదన్నారు.ఈ భయంకరమైన ఉగ్రవాద దాడి కాశ్మీర్ మొత్తం పరిస్థితిని పూర్తిగా స్థిరీకరించామన్న మోదీ ప్రభుత్వ వాదనలోని ఖాళీని స్పష్టంగా బయటపెడుతుంది. ఆర్టికల్ 370 రద్దు చేసి, పూర్తి స్థాయి రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం రాజకీయ సమస్యకు సరైన సమాధానం కాదని ఈ సంఘటన మరోసారి రుజువు చేస్తుంది. ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని అర్థవంతమైన రాజకీయ ప్రక్రియ మాత్రమే ప్రాథమిక అవసరం. మతతత్వ శక్తులు, ముఖ్యంగా హిందూత్వ శక్తులు మతతత్వ ధ్రువణత కోసం చేసే ప్రతి ప్రయత్నాన్ని ప్రతిఘటించాలని మేము భారత ప్రజలకు, ప్రధానంగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. కాశ్మీర్ ప్రజలు ఇప్పటికే ఈ ఉగ్రవాద దాడిని బహిరంగంగా ఖండిస్తున్నారని తెలిపారు.

## స్కావెంజర్స్‌కి జీతాలు పెంచాలి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) – ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్స్ కి జీతాలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు భూక్య రమేష్ డిమాండ్ చేశారు స్థానిక ఎంఈఓ కార్యాలయంలో క్లర్క్ శ్రీదేవికి వినతి పత్రాన్ని సిఐటియు నాయకులు స్కావెంజర్స్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కావెంజర్స్ కి ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రత, గార్డెనింగ్ పని మాత్రమే చేపించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ స్కావెంజర్స్ ని స్కూలు నిర్వహణ సంబంధించిన అన్ని పనులు చేపించుకొని వేతనాలు సరిగా చెల్లించకుండా నరకయాతన పెడుతున్న సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని భూక్య రమేష్ డిమాండ్ చేశారు. రూ 3 వేల నుండి 6000 వరకు వేతనాలు చెల్లిస్తున్నారని, అరకొర జీతాలతో కుటుంబ పోషణ ఎలా గడుస్తుందని వారు ప్రశ్నించారు.వీరికి కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 10 నెలలే పని చేయించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ 12 నెలల పాటు పని చూపిస్తున్న, అదనపు పనులకి వాడుకుంటూ స్కావెంజర్స్ శ్రమను దోచుకుంటున్నారన్నారు. అదనపు పనులకి వేతనాలు కూడా ఇవ్వకుండా , అన్ని పనులు చేయకుంటే ఉద్యోగం నుండి తీసేస్తామని బ్లాక్ మెయిల్ చేస్తూ అనేక సమస్యలకు గురి చేస్తున్నారని వారన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వారి పనిని గుర్తించి కనీస వేతనాలు అమలు చేసి, పని భారాన్ని తగ్గించాలని వారు కోరారు. స్కావెంజర్ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో స్కావెంజర్స్ సిఐటియు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలలో సింగరేణి విజయ దుందుభి

**అత్యుత్తమ ఫలితాలు సాధించిన సింగరేణి మహిళా జూనియర్ కళాశాల**

**ఇంటర్ ద్వితీయలో 81%**

**ఇంటర్ ప్రథమలో 73% ఉత్తీర్ణత**

**ఇంటర్ విద్యార్థిని హాసిని 992 మార్కులతో సరికొత్త రికార్డు**

**రాష్ట్ర ఉత్తీర్ణత శాతం కన్నా ఉత్తమ ఫలితాలు**

**అభినందనలు తెలిపిన సింగరేణి చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొత్తగూడెంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాల విజయ దుందుభి మోగించింది. మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 71.37 కాగా ఈ కళాశాల 81 శాతం సాధించింది. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 66.89 కాగా ఈ కళాశాల 73.0 7% సాధించి తన ప్రతిభను చాటింది. ఇంటర్ ద్వితీయ లో కళాశాల విద్యార్థిని హాసిని 1000 మార్కులకు 992 మార్కులు సాధించి కళాశాలలో సరికొత్త రికార్డు నెలకొల్పడంతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకర్ గా నిలిచింది. అలాగే జూనియర్ హెచ్.ఈ.సి. విద్యార్థిని షేక్ అయిషా ఫర్హాత్ 500 మార్కులకు 489 సాధించి రాష్ట్రస్థాయిలో నిలబడింది. జూనియర్ ఎం.ఈ.సి. విద్యార్థిని సోనాలి బజాజ్ 487 మార్కులతో రాష్ట్రస్థాయి టాపర్ లలో ఒకరుగా నిలిచింది. బై.పి.సి నుండి ఐశ్వర్య 431/440, ఎం.పి.సీ. నుండి జె.రేణుశ్రీ 460/470, సి.ఇ.సి. నుండి షేక్ నస్రీన్ సుల్తానా 459/500 సాధించి అగ్రభాగాన నిలిచారు.

**చైర్మన్ అభినందనలు** : సింగరేణి మహిళా జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి సగటు ఉత్తీర్ణత కన్నా ఎక్కువ ఉత్తీర్ణత సాధించడమే కాక పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడంపై సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇకపై కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్ ఇచ్చిన స్ఫూర్తితో, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు,డైరెక్టర్ (పిపి, పా) కే.వెంకటేశ్వర్లు సహకారంతో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థుల కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలు సాధించామని ఇకపై కూడా మెరుగైన ఫలితాలు సాధిస్తామని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ తెలియజేశారు.

## సింగరేణి మహిళా కళాశాల స్వర్ణోత్సవ లోగోను ఆవిష్కరించిన సీఎండీ



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి సంస్థ కొత్తగూడెంలో తొలి మహిళా కళాశాలను ప్రారంభించి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రూపొందించిన గోల్డెన్ జూబ్లీ లోగోను సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ బుధవారం హైదరాబాద్ నుండి వర్చువల్ గా ఆవిష్కరించారు. మహిళా విద్యకు అంకితమై ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ కళాశాల మరింతగా వృద్ధి చెందాలని, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ కళాశాలగా ఎదగాలని చైర్మన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (పి.పి, పా) కె.వెంకటేశ్వర్లు, సి.పి.పి. ఎ.మనోహర్ కొత్తగూడెం నుండి సింగరేణి విద్యాసంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 24, ఏప్రిల్ 2025

# తీవ్ర కాలేయ జబ్బున్న సింగరేణి కార్మికులకు సగం జీతంతో ప్రత్యేక సెలవు

### ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

### గతంలో ఉన్న ఏడు వ్యాధులకు అదనంగా కాలేయ వ్యాధి చేరిక



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** తీవ్ర కాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్) బారిన పడిన సింగరేణి కార్మికులకు 50 శాతం వేతనంతో ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈ వెసులుబాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు. గుండె జబ్బు, క్షయ, క్యాన్సర్, కుష్టు, పక్షవాతం, మూత్ర కోశ వ్యాధులు, ఎయిడ్స్ మరియు మెదడు వ్యాధులుకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నారు. కాగా ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది .తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చుని, వ్యాధి నయమై, విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే, వీడిఏ, ఎస్ డి ఏ లో 50 శాతం ) చెల్లించవచ్చని సర్క్యులర్ లో పేర్కొన్నారు. సంస్థ ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం మేరకు జీఎం పర్సనల్ (ఐ.ఆర్ పియం) ఏప్రిల్ 23న ఈ సర్క్యులర్ ను జారీ చేసారు.

# ఇకపై సింగరేణి జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్‌గా గుర్తింపు

### కార్మికుల డిజిగ్నేషన్ మార్పును అమలు జరుపుతూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు

### నెరవేరిన 14 వేల మంది జనరల్ మజ్దూర్ల కోరిక

**కొత్తగూడెంసింగరేణి సూర్య,(మేజర్‌న్యూస్)–** సింగరేణి సంస్థలో కేటగిరి–1లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇకపై ఆ పేరుతో కాకుండా జనరల్ అసిస్టెంట్ గా నామకరణం చేస్తూ సింగరేణి యాజమాన్యం ఏప్రిల్ 23వ తేదీన ఉత్తరులు జారీ చేసింది.ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్ బోర్డు ఒప్పందంలో ఈ పేరు మార్పునకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తక్షణమే అమలు జరపాలని ఆదేశించడంతో ఈ మేరకు సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. దీనితో జనరల్ మజ్దూర్ అనే పేరు ఇకపై కనుమరుగు కానుంది. దీనిపై సింగరేణిలోని 14 వేల మంది జనరల్ మజ్దూర్ల తోపాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటివరకు సింగరేణి సంస్థలో కేటగిరీ–1లో పనిచేసే వారిని జనరల్ మజ్దూర్ అని పిలవడం అలవాటుగా వస్తుంది. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు, కూలి అని అర్థం. సింగరేణి సంస్థలోనే కాక కోల్ ఇండియాలో కూడా ఈ కింది స్థాయి ఉద్యోగులను ఇదే పేరుతో పిలుస్తూ వస్తున్నారు. బొగ్గు తవ్వకం తొలి రోజుల్లో గుత్తే దారులే యజమానులుగా ఉంటుండేవారు. బొగ్గు తవ్వడం కోసం పల్లె ప్రాంతం నుంచి కూలీలను (మజ్దూర్) లను తీసుకొని వస్తుండేవారు. కాలక్రమంలో బొగ్గు గనులు జాతీయకరణ జరిగిన తర్వాత ఈ మజ్దూర్ లను అన్ని రకాల శారీరక శ్రమకు సంబంధించిన పనులకు వినియోగిస్తుండేవారు. కనుక వీరిని జనరల్ మజ్దూర్ లుగా గుర్తించడం చేశారు. గతంలో కేవలం నిరక్షరాస్యులు మాత్రమే జనరల్ జనరల్ మజ్దూర్లు గా పనిచేస్తుండేవారు. కానీ నేడు కారుణ్య నియామకాల్లో ఉన్నత చదువులు చదివిన వారు తొలుత బదిలీ వర్కర్లుగా ఎంపికై ఏడాది తర్వాత జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో జనరల్ మజ్దూర్లు కూడా కీలకంగా ఉంటున్నందువల్ల, వీరి వృత్తికి కూడా సముచిత గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశంతో జనరల్ మజ్దూర్ అనే పేరును తొలగించి జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేశారు.ఈ మార్పును వెంటనే అమలు జరిపిన సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్‌కు కార్మికులు, కార్మిక సంఘాలు తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాయి.



# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు



పీవీకే 5 గని మేనేజర్ వినతి పత్రం అందజేత

**కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ రంగ సంస్థఅయిన సింగరేణి అభివృద్ధితోపాటు కార్మిక వర్గానికి సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని లక్ష్యంతో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన దశలవారి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ యూనియన్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ గని మేనేజర్ బెజ్జంకి రాజేశ్వర్ రావు కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాపుకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, పిలుపుమేరకు టిబిజికేఎస్ దశల వారి పోరాటా లు నిర్వహిస్తున్నమన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన భోగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు చేయాలన్నారు.సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి,రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసానా వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య టిబిజికేఎస్ యూనియన్ సెంట్రల్ సభ్యులు బూర్గుల రవికుమార్ ఫిట్ సెక్రటరీలు జిఎస్ శ్రీనివాస్, పిచ్చయ్య ఆంజనేయులు, , బ్రాంచ్ సెక్రటరీలు ఈశ్వర్, అశోక్, తిరుపతయ్య, రామకృష్ణ, అనిల్, ఉపేందర్, రమేష్ కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి - ఆర్‌విఎన్‌ఎల్ ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి నిదర్శనం

### రాష్ట్రాల పరస్పర సహకారంతో ఇంధన రంగంలో విప్లవం

### మే 2వ వారంలో సింగరేణి థర్మల్ ప్లాంట్కు శంకుస్థాపన

### రాజస్థాన్ తో ఒప్పందంలో భాగంగా ఏర్పాట్లు

### త్వరలో సంయుక్త భాగస్వామ్య కంపెనీ ఏర్పాటు, ఎండీ నియామకం పూర్తి

### రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ తో భేటీ

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)–** దేశంలో ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అత్యంత కీలకమని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ మధ్య ఇటీవల జరిగిన 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు ఒప్పందమే గొప్ప నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. తెలంగాణ–రాజస్థాన్ మధ్య గతంలో చేసుకున్న సోలార్, థర్మల్ విద్యుత్ ఒప్పందాలను ముందుకు తీసుకువెళ్లే క్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం సాయంత్రం భేటీ అయ్యారు. తెలంగాణ, రాజస్థాన్ ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జరిగిన ఒప్పందం ఫెడరల్ స్ఫూర్తికి గొప్ప నిదర్శనమని పేర్కొంటూ దీన్ని వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లేలా ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. ముఖ్యంగా ఒప్పందంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పనున్న 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్లలో ఒకటైన సింగరేణి 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణపు పనులకు వచ్చే నెల రెండో వారంలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన బీహెచ్ ఈ ఎల్కు అప్పగించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఇరు కంపెనీలు సంయుక్త భాగస్వామ్య కంపెనీని నెలకొల్పడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.అలాగే రాజస్థాన్ లో ఏర్పాటు చేయనున్న 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల కోసం భూ పరిశీలన ఒక సారి పూర్తయిందని, మరో సారి అధికారుల బృందం అక్కడికి వెళ్లి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇరు రాష్ట్రాల్లోని భౌగోళిక పరిస్థితులను గొప్ప అవకాశంగా మార్చుకోవడానికి చేసుకున్న ఈ ఒప్పందంలో పేర్కొన్న విధంగా విద్యుత్ ప్లాంట్లను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయడం ద్వారా ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం రానున్న ఐదేళ్లలో హరిత ఇంధన ఉత్పత్తి దిశగా కీలకమైన నిర్ణయాలు తీసుకుంటోందని, 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్న విషయాన్ని ప్రస్తావించారు.ఇరు రాష్ట్రాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుపై మంచి పురోగతి ఉండటంపై రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ హీరాలాల్ నగర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ఒప్పందం అమలులో భాగంగా ఆర్ వి యూ ఎన్ ఎల్ నుంచి కూడా సమన్వయ అధికారులను నియమించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్లు, రాజస్థాన్ ఆర్ వి యూ ఎన్ ఎల్ చీఫ్ ఇంజినీర్ వి.పి గార్గ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.